


# రాములోరికి సేవలందించిన రాధాకృష్ణ సారు ఇకలేరు

**-ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన వైనం**

**-దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన స్థానికులు**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాద్రి రామునికి సేవలు అందించడమే కాదు, ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన శేషం రాధాకృష్ణమూర్తి (93) సారు ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం తుది శ్వాస విడిచారు.

2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం




వార్త

గురువారం 29, ఆగష్టు 2024 | 16 పేజీలు



# డెంగ్యూ.. డేంజర్ బెల్స్

## మంచం పట్టిన పల్లెలు



పల్లెల్లో పడకేసి పారిశుద్ధ్యంపై చిత్తశుద్ధి ఏదీ..

సీజనల్ వ్యాధులతో వణుకుతున్న గిరిజనం..

కీళ్ళనొప్పులతో మంచం పట్టిన డెంగ్యూ బాధితులు

పీహెచ్‌సి రికార్డుల్లో పాజిటివ్ కేసులు తక్కువ..

పల్లెల్లో పాజిటివ్ కేసులు సంఖ్య ఎక్కువ..

పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు జాడలేవని ఆరోపణలు...

కొత్తగూడెం, ప్రభాతవార్త :
విషజ్వరాలతో జిల్లా మొత్తం చిగురుటాకులా వణికిపోతుంది. ఏజెన్సీ ప్రాంతాలతో పాటు మైదాన ప్రాంతాల్లో జ్వరాల బాధితులతో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు, ప్రైవేటు ఆసుపత్రులు కిక్కిరిస్తున్నాయి. ఏజెన్సీలో డెంగ్యూ పంజా విసురుతుంది. జిల్లాలో ప్రజలు విషజ్వరాలతో ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. పారిశుధ్య లోపంతో మన్యం మంచం పట్టింది. గిరిజన గూడేల్లో డెంగ్యూ, మలేరియా కేసులు అంతకంతకు పెరుగుతున్నాయి. గ్రామాల్లో పాజిటివ్ కేసులు ఎక్కువగా ఉండడంతో వైద్య అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందనే ఆరోపణలు ఏజెన్సీ ప్రాంతంలో వినబడుతున్నాయి. పలు గూడేల్లో ఇండ్ల పరిసర ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో

2వ పేజీలో...



# సమన్వయంతో లక్ష్యాలను పూర్తి చేయాలి

## కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, ఆగస్టు 28 – ప్రభాతవార్త:
జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు విషయంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లతో శాఖల వారీగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితాలను సకాలంలో సిద్ధం చేయాలని, ఇప్పటి వరకు జిల్లాలో ఆశించిన స్థాయిలో పని జరుగుతుందని అన్నారు. జాబితా తయారీలో ఎకనకడా పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో గ్రామాల పరిధిలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. వారంలో రెండు సార్లు తప్పకుండా శానిటేషన్ చేయాలని, డెంగ్యూ, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో తక్కువ ఖర్చుతో ప్రత్యేక ఇంకుడు గుంతలు నిర్మాణం

2వ పేజీలో...



2 లో..

# ఆదివాసీల ఆరోగ్యంపై దృష్టి సారించాలి



16వ పేజీలో...

**-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

# వివాదాస్పద డిసిఎంఎస్ స్థలంలో కట్టడాలు

**-డిసిఎంఎస్ మేనేజర్ ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు**

**-గతంలో 'ప్రభాతవార్త' కథనంతో కోర్టులో కేసు**

మధిర, ఆగస్టు 28 ప్రభాతవార్త
మధిర పట్టణంలో డిసిఎంఎస్ స్థలంలో వివాదస్పదంగా ఉన్న స్థలంలో కట్టడాలను చేపడుతున్నారన్న సమాచారంతో సంఘటనాస్థలానికి చేరుకున్న డిసిఎంఎస్ బిజినెస్‌మేనేజర్ కొండాసందీప్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు ముగ్గురిపై

# రాములోరికి సేవలందించిన రాధాకృష్ణ సారు ఇకలేరు

**(మొదటి పేజీ తరువాయి..)**

రాధాకృష్ణమూర్తి మాస్టారు మృతిపట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ... భద్రాచలం పట్టణం పోస్టు ఆఫీస్ సెంటర్‌లో నివాసముంటున్న శేషం రాధాకృష్ణమూర్తి మాస్టారు స్థానిక గుట్ట స్కూల్‌గా పేరుగాంచిన శ్రీరామసుదర్శన ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో ఉపాధ్యాయులుగా పనిచేశారు. 1932 సంవత్సరంలో జన్మించారు. వీరి సతీమణి అన్నపూర్ణ 2004లో కాలం చేశారు. వీరికి ఐదుగురు సంతానం. అందులో ముగ్గురు ఆడ పిల్లలు కాగా ఇద్దరు కుమారులు. 1952లో ఉపాధ్యాయులుగా తన జీవితం ప్రారంభించిన రాధాకృష్ణమూర్తి ఉపాధ్యాయులుగా తన జీవితం ప్రారంభించిన రాధాకృష్ణమూర్తి మాస్టర్ 1990లో రిటైర్డ్ అయ్యారు. దాదాపు 38 సంవత్సరాలుగా మాస్టర్‌గా సేవలందించారు. ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దారు. మరోవైపు భద్రాద్రి రామునికి సేవలు కూడా అందించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆస్థాన హరిదాసుగా కూడా వ్యవహరించారు. భద్రాద్రి రామునికి ప్రతి రోజు నిర్వహించే ఉదయం సుప్రభాత సేవ, సాయంత్రం దర్బార్ సేవ, పవళింపు సేవలో రాధాకృష్ణమూర్తి మాస్టర్ సేవలు కొనసాగేవి. ఓ వైపు ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తూనే, మరోవైపు రాముని మీద ఉన్న భక్తితో సేవలందించారు. ఆనాడు హాలీలు (వేతనం) తీసుకున్నారు. రాధాకృష్ణ మాస్టర్ మృతి పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు తమ సానుభూతిని ప్రకటించారు.

## మా వాటా మాకే అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన బిచ్చాల


**ఖమ్మం లీగల్, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

నగరంలో ఖమ్మం కోర్టు ప్రాంగణంలో సీనియర్ న్యాయవాది బిచ్చాల తిరుమలరావు ఆధ్వర్యంలో మా వాటా మాకే అనే పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన చేయాలని రాజ్యాంగ బద్దంగా ఏ హక్కులకు నోచుకోక చట్ట సభలలో ప్రాతినిధ్యాలు లేక దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలకు న్యాయం చేయాలని, బిసిలకు చట్ట సభల్లో స్థానిక సంస్థల్లో, బిసిల రిజర్వేషన్‌ల పోరాటం కోసం బిసిలకు తమకు రావాల్సిన రిజర్వేషన్‌లు అందటం లేదని వాటి సాధన కోసం బిసిలు కృషి చేయాలని తెలంగాణ ఉద్యమంలో బిసి పాత్ర మరువలేనిదని తెలంగాణ ఉద్యమకర్తలు కొండా లక్ష్మణ్, బాపూజీ, డాక్టర్ కొత్తపల్లి జయశంకర్‌లని బిచ్చాల తిరుమలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు మేకల సుగుణరావు, ఒరుగంటి శేషగిరిరావు, మధు, మలీదు నాగేశ్వరరావు, చింతల వెంకట్, ఆకుల శేఖర్‌బాబు, సింగమ్ జనార్ధన్, లింగయ్య, జివి లక్ష్మీనారాయణ, జి.వీరభద్రం, గాజుల అమర్‌నాథ్, సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రుద్రేశ్వరస్వామి, భద్రకాళి అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హనుమకొండ, ఆగష్టు 28, ప్రభాతవార్త :**

ప్రముఖ దేవాలయాలైన హనుమకొండ లోని వేయి స్తంభాల గుడి, వరంగల్‌లోని భద్రకాళి దేవాలయాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం దర్శించుకున్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాల పర్యటన నేపథ్యంలో ముందుగా హనుమకొండలోని వేయి స్తంభాల గుడిలో శ్రీ రుద్రేశ్వర స్వామిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులతో కలిసి దర్శించుకునేందుకు రాగా జిల్లా అధికారులతో పాటు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. వేదమంత్రోచ్చారణలతో ఆలయంలోనికి తీసుకెళ్లారు. ఆలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామివారిని రాష్ట్ర గవర్నర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ పూజారులు గవర్నర్‌కు ప్రత్యేక వస్త్రాలతో సత్కరించారు. దర్శనం అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మీడియాతో మాట్లాడుతూ చారిత్రక దేవాలయాలైన రామప్ప, వేయి స్తంభాల దేవాలయాలు ఎంతో సుందరంగా ఉన్నాయని, వేయి సంవత్సరాల పైగా చరిత్ర కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగిన ఇలాంటి ఆలయాలను కాపాడాలన్నారు. ఆలయాలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వేయి స్తంభాల దేవాలయం నుండి నేరుగా భద్రకాళి అమ్మవారి ఆలయానికి చేరుకోగా ఆలయ పూజారులు, అధికారులు గవర్నర్‌కు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి పూజాభిషేకాలను నిర్వహించారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ప్రత్యేక వస్త్రాలను ఆలయ పూజారులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### గణేష్ మండపాల నిర్వహకులకు పోలీసుల అనుమతి తప్పనిసరి

### జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

**మహబూబాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతారణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పి మాట్లాడుతూ పోలీస్‌శాఖ ద్వారా గణేష్ మండప కమిటీ వారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. మండప నిర్వహకులు పోలీస్‌పోర్టల్. టిఎస్‌పోలీస్.గౌ.ఇన్‌లో పూర్తి వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దానిని పరిశీలించి ఆన్‌లైన్‌లోనే అనుమతులు జారిచేస్తామని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ వారు తమ ఫోన్‌నెంబర్లతో కూడిన ఫ్లెక్సిని మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. 24గంటలు ఒక వాలంటీర్ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దన్నారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ వారు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి తనికీలు చేస్తారన్నారు. మండపాల్లో అనుమానాస్పదంగా బ్యాగులు, వ్యక్తులు కనిపించినట్లైతే వెంటనే డయల్100కి సమాచారం ఇవ్వాలన్నారు. సంతోషమైన వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు.



## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### రోగులతో మాట్లాడి సౌకర్యాలు తెలుసుకున్న కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెంషట్లకు అందిస్తున్న వైద్య సౌకర్యాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ తదిరత వ్యాదుల వల్ల పెషంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్యసేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. తెలంగాణ దయాగ్నస్టిక్‌ను పరిశీలించి ప్రతిరోజు ఎన్ని టెస్టులు టి.హబ్‌కు వస్తున్నాయని, ఎక్కువగా ఎక్కడి నుండి శాంపిల్స్ వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్‌ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# డెంగ్యూ డేంజర్ బెల్స్

**(మొదటి పేజీ తరువాయి..)**

నీరు నిలువ ఉంటోంది. నీరు నిలిచి దోమలకు ఆవాసంగా ఉంటోంది. ఫ్రైడే డ్రైడే అనే ఆరోగ్యశాఖ నినాదాలు కార్యాలయాల గోడల దాటి బయటకు రావడం లేదని ఆరోపణలు ఉన్నాయి. దీనివల్ల పల్లెల్లో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది. దోమల బెడద ఎక్కువైంది. మబ్బులు ముసురుకుంటున్న వాతావరణంలో సీజనల్ వ్యాధులు విలయతాండవం చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా పల్లెలు జ్వరాల బారిన పడుతున్నాయి. పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో విష జ్వరాలు దాడి చేస్తున్నాయి. టైఫాయిడ్, మలేరియా వ్యాదులతో అస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది. వైద్యాధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని నప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లాలోని అనేక గ్రామాల్లో ప్రజలు రోగాలబారిన కాయ కష్టం చేసుకున్న సొమ్మంతా ఆసుపత్రులకి ధారపోస్తున్నారు. జలుబు, దగ్గు, జ్వరం తదితర లక్షణాలతో జిల్లాలోని ఆస్పత్రుల్లో ఓపి సంఖ్య పెరుగుతోంది. జిల్లాలోని వివిధ పట్టణాల్లోని పీహెచ్‌సీలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా ఓపి సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే డెంగ్యూ, మలేరియా కేసులు నమోదయ్యాయి. ఇవి మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి డెంగ్యూ వైరస్‌లో మార్పులు జరుగుతాయని, ఈసారి డెంగీ కేసులు కొంత ఆందోళన కలిగించే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచిస్తున్నారు.

## సమన్వయంతో లక్ష్యాలను పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

చేపట్టాలని నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని, వెనుకబడిన మండలాలు దీనిపై దృష్టి సారించాలన్నారు. ఈ నెల 31 వరకు గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి కోనో కార్పస్ మొక్కలను తొలగించి వాటిస్థానంలో పగోడా తదితర మొక్కలను నాటించాలని అధికారులకు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, వాటి లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో విద్యాచందన, డీపీవో చంద్రమౌళి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## వివాదాస్పద డిసిఎంఎస్ స్థలంలో కట్టడాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

కేసు నమోదచేసినట్లు టౌన్ ఎస్ఐ ఎన్.సంధ్య తెలిపారు. వివరాల ఇలా ఉన్నాయి. మధిర పట్టణంలో డిసిఎంఎస్ సంస్థకు చెందిన స్థలం ఉండేది. ఈస్థలంలో సంస్థ గోడౌన్‌తో పాటు కొంత స్థలం ఉంది. కాగా సుమారు 30ఏళ్ళ క్రితం ఈస్థలంలో కొంతబాగాన్ని ఆసమయంలో కొత్తగా ఏర్పాటుచేసిన మధిర రూరల్ పోలీస్‌స్టేషన్ కు గాను నాటి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ప్రస్తుత వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ఆదేశాల మేరకు కలెక్టర్ అధికారికంగా అప్పుడున్న ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీస్‌శాఖకు రికార్డుపూర్వకంగా అప్పగించింది. అయితే కాలానుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈస్థలంపై అక్రమార్కుల కన్నుపడింది. దీంతో రికార్డులు తారుమారు చేయడంతో పాటు నాటి పాలకవర్గం, అధికారుల లోపాయికారితనంతో రూరల్ పోలీస్‌స్టేషన్‌కు కేటాయించిన స్థలంతో పాటు మిగిలిన స్థలాన్ని అమ్మకానికి చట్టవిరుద్ధంగా వేలంప్రకటనను ఇవ్వడం, దీనిలో ఇతరులెవరూ పాల్గొనకుండా బిడ్స్‌ను వేసి గుండుగుత్తాగా అన్న రీతిలో ఈస్థలాన్ని మధిరకు చెందిన కొందరు పాడుకోవడం జరిగింది. అయితే ఈవిషయమై 'ప్రభాతవార్త' ఆధారాలతో సహా వార్తను ప్రచురించడంతో అసలు ఈస్థలం ఎంత ఉంది, ఎలా వేలం వేసారన్న ప్రశ్నలతో పాటు మధిర శాసనసభ్యులుగా ఉన్న ప్రస్తుత డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క విలువైన ఈభూమిపై విచారణ నిర్వహించాలని ఆనాడు డిమాండ్‌చేయడంతో ఆమ్యామ్యాలు తీసుకున్న అధికారులు, లోపాయికారితనంగా వ్యవహరించిన వారు ఇరుకున పడడం, ఈఅంశంకాస్తా కోర్టుమెట్లెక్కింది. కాగా వివాదస్పదంగా ఉన్న ఈస్థలంలో సెలవులు రావడంతో ఈస్థలంలో నిర్మాణాలను చేపట్టేందుకు కొందరు అడుగులేసారు. ఈవిషయమై మున్సిపాలిటీ యంత్రాంగం, ఛైర్‌పర్సన్ మొండితోకలత స్పందించి అనుమతులు లేకుండా కట్టవద్దని వారించినా వీరు పనులు అపకపోవడం గమనార్హం. కాగా ఈవిషయాన్ని తెలుసుకున్న డిసిఎంఎస్ జిల్లా బిజినెస్ మేనేజర్ కొండాసందీప్‌కుమార్ సిబ్బందితో హుటాహుటీన సంఘటనస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి నిర్మాణాలు చేపడుతున్న వీరంశెట్టికాళేశ్వరరావు, పూసపాటి ఉమామహేశ్వరరావు, మందడపురామారావుఅనే ముగ్గురిపై ఫిర్యాదు చేయడంతో వీరిపై పట్టణ ఎస్ఐ324(4), 329(3)ఆర్/డబ్ల్యూ3(5) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదుచేసారు.

# ఎస్.ఎస్.ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**-సమగ్ర శిక్షశాఖ జిల్లా అధ్యక్షుడు వీరన్న**

*మహబూబాబాద్,ఆగస్టు28,ప్రభాతవార్త*



సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష శాఖ జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న కోరారు. బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పిసిసి అధ్యక్షుడి హోదాలో సిఎం రేవంత్‌రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన నెలలోనే ఎస్.ఎస్.ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పారని ఇప్పుడు అధికారంలోకి వచ్చి 9నెలలు అవుతున్నా ఇప్పటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత 15సంవత్సరాలుగా వెట్టిచారికి చేస్తున్నామని తమకు న్యాయం చేయాలన్నారు. మాకు న్యాయం జరుగకపోతే రాబోయే రోజుల్లో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరి బానోత్ రవి, మహిళా అధ్యక్షురాలు మంజుల, రాష్ట్ర నాయకులు సహదేవ్, జానకిరామ్, మల్లేశం, ఖాధర్, సిఆర్‌పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఆపరేటర్లు, పిటిఐలు, మెసెంజర్లు, కెజిబివి నాన్‌టిచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి,వివోఏల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు28,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐకెపి,వివోఏల సమస్యలను పరిష్కరించాలని ఐకెపి, వివోఏల ఉద్యోగుల సంఘం సిఐటియు అనుబంధం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీలం కృష్ణవేణి, చింతా మౌనిక, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రైల్వే బ్రిడ్జి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామిమేరకు కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. గత 20సంవత్సరాలుగా గ్రామాల్లో మహిళల అభ్యున్నతికై మహిళా స్వయంసేవక సంఘాలు ఏర్పాటు చేసి వారి ద్వారా చిన్నమొత్తాల పొదుపును చేసి వారికి రుణాలు ఇప్పిస్తున్న వివోఏల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. జీవో నెంబర్ 58ను సవరించి వివోఏలను రెన్యువల్ పద్ధతిని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామ సంఘానికి లాప్‌టాప్, నెట్‌సౌకర్యం కల్పించాలని, గ్రామసంఘానికి పక్కా భవనాలు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన వారిని సిసిలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. సమ్యలను పరిష్కరించని యెడల పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు వెలిశాల సుధాకర్, జిల్లా కోశాధికారి ఆకుల వసంత, హన్మంతు, నెహ్రూ, అనిత, శ్రీలత,శారధ, రాధిక, సతీష్, మురళి, లలిత, లక్ష్మి, శ్రీను, వీరన్న, దివ్య, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విహెచ్‌పిఎస్ 18వ వార్షికోత్సవం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు18,ప్రభాతవార్త*

వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆత్మ బంధువు మందకృష్ణ మాధిగ పిలుపు మేరకు బుధవారం మున్సిపాలిటి పరిధిలోని లూయిా బ్రెయిలీ కాలనీలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ వార్షికోత్సవాన్ని జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించినట్లు ఎం.ఎస్.పి జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జ్ గుగ్గిళ్ల పీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో వికలాంగులు అన్ని రంగాల్లో పోటీపడుతున్నారని భావిభారతానికి ఇది ఎంతో సుభసూచకం అన్నారు. విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు చెలగొల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మోళా జిల్లా అధ్యక్షురాలు రజియా, వినోద్‌రెడ్డి, రవి, నారాయణ, ఉపేందర్, చంద్రశేఖర్, వెంకన్న, సరోజ, కల్పన, పద్మ, లక్ష్మి, సుమిత్ర, రేణుక, చంద్రకళ, సౌమ్య, జ్యోతి, నీల పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు హాదస్సారాణికి డాక్టరేట్

*గార్ల, ఆగష్టు28 ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా, గార్లమండల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అద్యాపకురాలు గుడివాడ హాదస్సారాణి ఆచార్య నాగార్జున యూనివర్సిటిలో వాణిజ్యశాస్త్రం విభాగంలో డాక్టరేట్ పొందినట్లు జి. హదస్సారాణి బుధవారం ఒకప్రకటలో పెర్కొన్నారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో వాణిజ్యశాస్త్రం విభాగంలో ప్రొఫెసర్ జి. ప్రసాద్ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రార్థిక సంస్థల సహకారంతో సూక్ష్మ చిన్న, మద్యతరగతి పరిశ్రమల అభివృద్ధి అనే అంశానికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆమే పెర్కొన్నారు. పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్లకు ఆమే కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అద్యాపకురాలుకు డాక్టరేట్ బిరుదు లభించడం అభినందనీయమని డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు ఈసందర్బంగా అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు, అద్యాపకులు డాక్టర్ రామ్‌మోహన్‌రావు, టి. నాగూర్, డాక్టర్‌షేక్ అజిత్, డాక్టర్ డి.చార్లీ, బి.పున్నం చందర్, డాక్టర్ జి. సుందరయ్య, ఏ.రాజేష్, అద్యాపకేతర బృందం ఎండి. అరుణ్, రషీద్, కె.హరికృష్ణ, హర్షంవ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## ఆలయ ధ్వజస్థంభం పున:ప్రతిష్టకు రాజకీయాలకు అతీతంగా భాగస్వామ్యం కావాలి

*గార్ల, ఆగష్టు28 ప్రభాతవార్త:*



గార్ల మండల మర్రిగూడెం గ్రామ సమీపంలోని భూదేవి, శ్రీదేవి సమేతంగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్థంభ పున:ప్రతిష్ట మహోత్సవంలో రాజకీయాలకు అతీతంగా భాగస్వాములై దైవమహోత్తర కార్యక్రమాన్ని జరిపించాలని ఆలయ పున:నిర్మాణానికి 1కోటి5లక్షలు విరాళంగా అందించి అభివృద్ధికి సహకరిస్తున్న మండల పరిధజ రాంపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దాత పులి ప్రమీలరెడ్డి కోరారు. బుధవారం ఆలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమే మాట్లాడుతు గత గాలిదుమారంనకు ఆలయానికి ఎటువంటి హాని కలగకుండా ధ్వజస్థంభం పడిపోవడం జరిగిందని, ధ్వజస్థంభం పున:ప్రతిష్టకు మీరు మహోత్సవ కార్యక్రమంలో స్వయాన పాల్గొని కార్యక్రమాన్ని నడిపించాలని స్థానికులు కోరడం జరిగిందన్నారు. ఆరోగ్యం సహకరించకపోయినా స్వామివారి మీద ఉన్న భక్తితో అమెరికా నుండి దైవకార్యక్రమానికి వచ్చానని, కాని స్థానికులు కొందరు సహకరించక దైవకార్యక్రమానికి అడ్డుపడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మానవులం మనం నిమిత్తమాత్రులం దేవుడి కార్యక్రమానికి అడ్డుపడే శక్తిమనకు లేదు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ధ్వజస్థంభ పున:ప్రతిష్ట మహోత్సవాన్ని కలిసికట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*బయ్యారం,ఆగస్టు28,ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో 61మంది కల్యాణలక్ష్మి, 30మందికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు కంబాల ముసలయ్య, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్, సోమేష్, మోహన్, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, వెంకటపతి, సురష్, మంగిలాల్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పుష్పగుచ్ఛం అందచేత,శాలువాతో సన్మానం

*నెల్లికుదురు,ఆగష్టు 28, ప్రభాతవార్త*

జిల్లాకు నూతన డిఈఓగా రాజేశ్వర్ బాద్యతలు చేపట్టిన క్రమంలో బుధవారం మండల ఎంఈఓ గుగులోతు రాము జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మర్యాధపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛంను అందచేసి,శాలువాతో సన్మానించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

## సీజనల్ వ్యాదులపై ప్రజలను అప్రమత్తం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



*మహబూబాబాద్,ఆగస్టు28,ప్రభాతవార్త*

సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో గ్రామాల్లో, పట్టణాల్లో పర్యటించాలన్నారు. జిల్లాలో మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, టైఫాయిడ్ తదితర కేసుల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాదులను అరికట్టవచ్చన్నారు. గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది నీరు నిల్వ ఉండకుండా ప్రజలను అవగాహన పరుచాలన్నారు. ప్రతిశుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్.పి సిఈవో నర్మద, జిల్లా వైద్యాధికారి జి.మురళిధర్, డిప్యూటి డియంహెచ్‌వో ప్రమీలరావ్, జిల్లా పంచాయతి అధికారి హరిప్రసాద్, జిల్లా విద్యాధికారి రాజేశ్వర్, కెజిబివి స్పెషల్ అధికారి విజయకుమారి, మలేరియా సబ్‌యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

**-5.45లక్షల విలువ గల 21.800కిలోల గంజాయి స్వాదీనం**

*మహబూబాబాద్,ఆగస్టు28,ప్రభాతవార్త*

అంతరాష్ట్ర గంజాయిముఠాను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. వివరాల్లోకి వెళితె జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఎస్సై బి.విజయ్‌కుమార్ సిబ్బందితో బుధవారం పెట్రోలింగ్ చేస్తుండగా లయన్స్‌క్లబ్ సమీపంలో ఒక మగ వ్యక్తి, ఒక మహిళ అనుమానం రాకుండా చిన్నపిల్లలతో ఉండగా వారిని పట్టుకొని విచారించగా వారి వద్ద ఉన్న బ్యాగుల్లో గంజాయి లభ్యమైందన్నారు. వారిని విచారించగా అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని ఒడిశాలోని రాము అనే వ్యక్తి నుండి గంజాయి తీసుకొని మహరాష్ట్రలోని రహిమ్ అనే వ్యక్తికి ఇవ్వడానికి కోణార్క్ ట్రైన్‌లో వెళ్తుండగా పోలీసుల తనిఖీని గమనించి ట్రైన్ దిగి రాత్రి ఇక్కడ బసచేసి తిరిగి కోణార్క్ ట్రైన్ కోసం వెళ్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన నిందితులు పప్పుకుమార్‌సింగ్, హీనహుస్సేన్‌అన్సార్ లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.5.45లక్షల విలువ గల 21.800కిలోల గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా మరో ఇద్దరు రాము, రహిమ్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై బి.విజయ్‌కుమార్, పోలీస్ సిబ్బందిని, వారిని పర్యవేక్షించిన టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్‌లను మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌లు అభినందించారు.

## భర్తకు రెండో పెళ్లి చేసిన భార్య

*మహబూబాబాద్,ఆగస్టు28,ప్రభాతవార్త*



తన భర్తను ఓ యువతి ఇష్టపడడంతో సదరు బార్య దగ్గరుండి తన భర్తకు రెండో వివాహం చేసిన సంఘటన బుధవారం మహబూబాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితె సురేష్-సరితలకు గత కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. కాగా తన భర్త సురేష్‌ను పట్టణానికి చెందిన పద్మా-వీరస్వామి దంపతులకు చెందిన చిన్నకుమార్తె సంధ్యను ఇచ్చి స్థానిక మార్కండేయ ఆయలంలో వివాహం జరిపించారు. వేద మంత్రోచ్చరణల నడుమ వారిద్దరికి వివాహం జరిపించిన సరిత వారి వివాహానికి పెద్దగా వ్యవహరించారు. ఈ అరుదైన వివాహాన్ని తిలకించడానికి పలువురు ఆసక్తి చూపారు.




## ఏఎస్పీను కలిసిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఇటీవల భద్రాచలం ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అంకిత్‌కుమార్ సంక్వార్‌ను స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, పలు చట్టపర చర్యల గురించి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెలా తిరుపతిరావు, యూత్ నాయకులు ఆకుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను పలువురు లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అందజేశారు. వివిధ సమస్యలతో ఆరోగ్యం క్షీణించి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎంఆర్ఎఫ్‌కు ధరఖాస్తు చేయగా చెక్కులు వచ్చాయని, అట్టి చెక్కులను అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరికెలా తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాయంను మర్యాదపూర్వకంగా కలిసిన సీహెచ్‌సీ సూపరింటెండెంట్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును బూర్గంపహాడ్ ప్రభుత్వ వైద్యశాల సూపరింటె డెంట్ ముక్కంటేశ్వ ర్‌రావు బుధవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి కొన్ని మౌళిక వసతులు కల్పించాలని కోరారు. వారం రోజుల క్రితం సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన తొలిసారి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిశారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందేవిధంగా చర్యలు తీసుకుంటానని డాక్టర్‌లు నిరంతరం అందుబాటులో ఉండే విధగా కృషి చేస్తానని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం నుంచి అందించే వైద్యసేవలు తప్పకుండా అందిస్తామని, సీజనల్ సమయంలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించి వైద్యంఅ ందించడానికి ఆసుపత్రి సిబ్బంది సిద్ధంగా ఉంటారన్నారు. అవసరమైన మేరకు వైద్యం అందించి ప్రజలకు అండగా నిలబడతామని అన్నారు. ఆయన వెంట హాస్పిటల్ సిబ్బంది, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# సేవ్ భద్రాద్రి ఆధ్వర్యంలో మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణం

**-కనులపండువగా భవన నిర్మాణ శంకుస్థాపన**

**-హాజరైన స్థానిక శాసనసభ్యుడు, డా.తెల్లం, పట్టణ పురప్రముఖులు**

భద్రాచలం, ప్రభాతవార్త :





సేవ్ భద్రాద్రికమిటీ ఆధ్వర్యంలో వరద బాధితుల సంరక్షణార్థం సేకరించిన విరాళాలతో అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో నిర్మించతలపెట్టిన మల్టీపర్పస్ భవన నిర్మాణ శంకుస్థాపన వేడుక బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. సేవ్ భద్రాద్రి కమిటీ అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్ దంపతులతో పాటు, మరికొంతమంది పట్టణ ప్రముఖులు పూజలో కూర్చొని ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ అర్చకులు మంత్రాలను పఠించారు. సాంప్రదాయబద్ధంగా ఈ వేడుక జరిగింది. వేడుకకు భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు దంపతులు పాల్గొని సేవ్ భద్రాద్రి ఆధ్వ ర్యంలో నిర్వహి స్తున్న ఈ మంచిపనికి సంపూర్ణ మద్దతు తెలిపారు. పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల రాజకీయ నేతలు, గిరిజన, దళిత సంఘాల నేతలు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అడిషనల్ కమీషనర్ వీరస్వామి, భద్రాచలం అభయాంజనేయ స్వామి టెంపుల్ కార్యనిర్వహణాధికారి సుదర్శన్‌రావు, పట్టణ ప్రముఖులు డా.సుదర్శన్‌రావు, డా.ఎస్.ఎల్.కాంతారావు, రోటరీ అధ్యక్షుడు ధారా బాలాజీ, హరిశ్చంద్రనాయక్, అడుసుమిల్లి జగదీష్, ప్రభాకర్‌గుప్తా, ఎల్ఎంబీ సూర్యనారాయణ, తిప్పన సిద్దులు, చావా లక్ష్మీనారాయణ, కురిచేటి శ్రీనివాసరావు, కుంజా ధర్మారావు, పూనెం వీరభద్రం, ముర్ల రమేష్, దాసరి శేఖర్, ఎస్కే అజీమ్, పరిమి సోమశేఖర్, గాదె మాధవరెడ్డి, జలగం చంద్రశేఖర్, అల్లం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## మృతిచెందిన అంగన్‌వాడీ టీచర్‌కు సీఐటీయూ ఘననివాళి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ అపకా చిలకమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా నాయకులు పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు బుధవారం మృతదేహాన్ని సందర్శించి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అంగన్‌వాడీ యూనియన్ కార్యదర్శి జీ.పద్మ చిలకమ్మ మృతదేహంపై సీఐటీయూ జెండాను కప్పి నివాళులు అర్పించారు. అలాగే సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య కొర్సా చిలకమ్మలు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... మృతురాలు అపకా చిలకమ్మ అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశారని, వారుగుర్తు చేశారు. రానున్న కాలంలో చిలకమ్మ స్ఫూర్తితో భవిష్యత్తులో అంగన్‌వాడీ సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మృతురాలు చిలకమ్మ మట్టి ఖర్చుల నిమిత్తం సబంధిత శాఖ అధికారులు తక్షణమే ఆ కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయం అందించాలని, అనంతరం ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మారాయిగూడెంమాజీ సర్పంచ్ టీ.తిరుపతిరావు, అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాళ్ళు కృష్ణవేణి, కమలాదేవి, గజలక్ష్మి, బుచ్చమ్మ, రమణ, కాంత, దుర్గ, రత్తమ్మ, పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో మహిళ మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని వైట్‌నాగారం గ్రామానికి చెందిన ఉబ్బా కామమ్మ (35) అనే మహిళ పాముకాటుకు గురై బుధవారం మృతిచెందింది. మృతురాలు కామమ్మ తన పుట్టిల్లు అయిన ఆంధ్రలోని అల్లిగూడెం గ్రామానికి వెళ్ళగా మంగళవారం రాత్రి అక్కడ పాముకాటుకు గురైంది. దీంతో కుటుంబసభ్యులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కామమ్మ బుధవారం మృతిచెందింది.

## అనారోగ్యంతో అంగన్‌వాడీ టీచర్ మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని మారాయిగూడెం అంగన్‌వాడీ టీచర్ అపకా చిలకమ్మ (58) అనారోగ్యంతో బుధవారం మృతిచెందింది. గత కొంతకాలంగా చిలకమ్మ అనారోగ్యానికి గురై చికిత్సలు పొందుతుంది. కాగా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించి మృతిచెందింది. దీంతో మారాయిగూడెం గ్రామపంచాయతీలోని విషాధఛాయలు అలుముకున్నాయి.

## భద్రాద్రి దేవస్థానంలో ఘనంగా ఉట్లపండుగ వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో బుధవారం శ్రీవైష్ణవి కృష్ణాష్టమిని పురస్కరించుకుని వైభవంగా ఉట్ల పండుగ వేడుకలు నిర్వహించారు. ముందుగా దర్బార్ సేవ నిర్వహించి అనంతరం చిత్రకూట మండపం వద్ద ఉట్ల పండుగ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, చిన్నారులు పాల్గొని ఆహ్లాదంగా గడిపారు.



## శ్రామికుల పక్షాన పోరాడేది ఏఐటీయూసీ

**- రైతు కార్మికులు ఉత్పత్తి రంగాల వారు కార్మికులే**

**- శ్రమ చేసే వారిని ఐక్యం చేసింది ఏఐటీయూసీనే**

**- ఏఐటీయూసీ ద్వితీయ మండల మహాసభలో సాబీర్‌పాషా**

*కొత్తగూడెం-సుజాతనగర్, ఆగస్టు 28 - ప్రభాతవార్త:*

రైతులు, శ్రామికులు, ఉత్పత్తి అనుబంధ రంగాలు శ్రమ చేసే వారు అంతా కార్మికులు అని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఏఐటీయూసీ అని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా




గౌరవ అధ్యక్షుడు సాబీర్‌పాషా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రజబ్‌ఆలీ భవన్‌లో ఏఐటీయూసీ ద్వితీయ మండల మహాసభ దండు నాగేశ్వరరావు, వీర మల్లేష్ అధ్యక్షతన జరిగింది. వందలాది కార్యకర్తలతో ర్యాలీగా బయల్దేరి సుజాతనగర్ మెయిర్ సెంటర్‌లోని ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. గ్రామీణ పేదలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఆటో కార్మికులు, ఆశాలు, మిడ్ డే మిల్స్ అంగన్‌వాడీలు, రైస్ మిల్ హమాలీలు, వ్యవసాయ కార్మికులు సమస్యలపై పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. గతంలో కార్మికులు పోరాడాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు రైతులు సమస్యలపై పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని, మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు నష్టపోయారని అన్నారు. వచ్చేనెల 22న కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జకునకల రాములు, మాజీ ఎంపీపీ భూక్యా పద్మావతి, భూక్యా దస్రు, కుమారి హనుమంతరావు, పొదిల శ్రీనివాసరావు, వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ మండల నూతన కమిటీని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. మండల అద్యక్షుడిగా వీర్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా హనుమంతరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా గౌరవ సలహాదారులుగా నీలకంఠం నారాయణ, గౌరవ అధ్యక్షులుగా దండు నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొడ్డు కేశవరావు, సహాయ కార్యదర్శిగా వీర్ల దుర్గాప్రసాద్, రావిశెట్టి లక్ష్మయ్య, మండె అరుణ, కూరపాటి లక్ష్మణ్, కళావతి, నాగేశ్వరరావు, వీరమ్మ, మేకల వెంకటేష్, దండు సురేష్, యాదగిరిలను ఎన్నుకున్నారు.

## విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాం

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 28 - ప్రభాతవార్త:*

బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరులకు సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద 2000 సంవత్సరంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 24వ వర్ధంతి సందర్భంగా సీపీఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. భూక్యా రమేష్, అన్నవరపు కనకయ్యలు మాట్లా డుతూ... నాడు చంద్రబాబు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసు కురావ డానికి ప్రయత్నిస్తే విద్యుత్‌రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలని, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. నాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్ పేదలకు క్రాస్ సబినసడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాచారి, అన్న వరపు సత్యనారాయణ, భూక్యారమేష్, వెంకటేశ్వరరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.




## రుణమాఫీకి షరతులు విధించడం సరికాదు

**- రూ.2 లక్షలు రుణమాఫీ తక్షణం అమలు చేయాలి**

**- ఏఐకేఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 28 - ప్రభాతవార్త:*

రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం షరతులు విధించడం సరైంది కాదని, తెప్పతగలేసిన చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, జిల్లా అద్యక్షుడు చంద్ర నరేంద్రకుమార్ అన్నారు. ఏఐకేఎస్ రాష్ట్ర సేమితి పిలుపు మేరకు



బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం వినతిపత్రం అందించారు. ఎన్నికల హామీ మేరకు రూ.2 లక్షల రుణాలు మాఫీ చేయాల్సిన ప్రభుత్వం కేవలం 50 శాతం మంది రైతులకు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉండగా మూడు విడతల్లో కేవలం రూ.18 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి వేలాది మంది రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, పీఎంకేఎస్, నిబధనలు రైతాంగానికి గుదిబండగా మారాయని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు రుణమాఫీకి దూరం అవుతున్నారని అన్నారు. వెంటనే రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, వీసంశెట్టి పూర్ణ, అడుసుమిల్లి సాయిబాబు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, యాసా రోశయ్య, గుగులోత్ రాంచందర్, నరాటి రమేష్‌లు పాల్గొన్నారు.

## నూతన కోర్టు భవనములకు భూమిపూజ

**భూమిపూజ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

*కొత్తగూడెం లీగల్, ఆగస్టు 28 - ప్రభాతవార్త:*



జిల్లా కోర్టు భవనముల సముదాయంలో నూతనంగా రాబోయే అదనపు జిల్లా కోర్టులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ భూమిపూజ చేశారు. ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు, ఫ్యామిలీ కోర్టులు వస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జీలు గొల్లపూడి భానుమతి, బత్తుల రామారావు, సుచరిత, సాయిశ్రీ, శివనాయక్, బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై పీవీకే మేనేజర్‌ను కలిసిన రజాక్

*రుద్రంపూర్, ఆగస్టు 28 - ప్రభాతవార్త:*

పీవీకే 5 మైన్ మేనేజర్ శ్యాం ప్రసాద్‌ను ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ బుధవారం కలిసి కార్మిక సమస్యలపై చర్చించారు. సేఫ్టీ, ప్రొడక్షన్ తదితర విషయాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్‌లో కార్మికులు పని స్థలాలవదనద సరిపడ వెంటిలేసన్, లైటింగ్, సైడ్స్ రూఫ్‌సపోర్టింగ్‌ను ఏర్పాటు చేయాలని, మ్యాన్‌రైడింగ్‌ను ఎక్స్‌టెన్షన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజాక్‌తో పాటు చిలక రాజయ్య, నవీన్, బాలు, అఖిల్, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.




## రూ.2 లక్షల ఇన్స్యూరెన్స్ చెక్కు అందజేసిన ఎస్‌బీఐ ఆర్ఎం

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 28 - ప్రభాతవార్త:*

ఇటీవల మరణించిన ఎస్‌బీఐ ఖాతారుడి భార్యకు రూ.2 లక్షల ఇన్సూరెన్స్ సొమ్మును చెక్కు రూపంలో బుధవారం రీజినల్ మేనేజర్ మిద్దెల సత్యనారాయణ అందజేశారు. వివరాలిలా ఉన్నాయి... లక్ష్మీదేవిపల్లి



శ్రీనగర్ నాల్గవ లైన్‌లో కిరాణాషాపు యజమాని పెండ్యాల రుద్రకుమార్ కొన్ని రోజుల క్రితం హటాత్తుగా మరణించారు. మృతుడికి భార్య, నాల్గో తరగతి చదువుతున్న ఒక కొడుకు ఉన్నారు. లక్ష్మీదేవిపల్లి బ్రాంచ్‌లో ఖాతా నిర్వహిసూనత ఏడాదికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద రూ.436 చెల్లించాడు. నెల రోజుల క్రితం మరణించడంతో బ్యాంకు సిబ్బంది చొరవ తీసుకొని మృతుడు చేసిన ఇన్సూరెన్స్‌కు సంబంధించి రెండు లక్షలు వెంటనే వచ్చేందుకు కృషి చేశారు. మృతుడి భార్య సబితకు ఈ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ రమేష్‌కుమార్, మేనేజర్ ఎఫ్ఐ సిర్ర రాజబాబు, పవన్‌కుమార్, ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా గణపతి నవరాత్రులు...

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 28 - ప్రభాతవార్త:*

ఐకమత్యంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి..



శ్రీనగర్‌కాలనీ మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు కులమతాలకు అతీతంగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఇందులో భాగంగా బుధవారం మంటప నిర్మాణానికి పందిరిగుంజ నాటి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొండపల్లి రామకృష్ణ, వీరాచారి, ప్రవీన్ సురేష్, నరేష్, సత్యనారాయణ, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సీజనల్‌వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 28 - ప్రభాతవార్త:*

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని శ్రీనగర్ మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ అన్నారు. పంచాయతీలోని డాక్టర్ మొరిశెట్టి హరి హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో పంచాయతీపారిశుధ్య సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చల్లించి చికెన్, మటన్ షాపుల యజమానులతో వ్యార్థాలను రోడ్ల మీద, డ్రైనేజీల్లో వేయకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వెంకయ్య, సిబ్బంది ఉన్నారు.

## శ్రీవిజయశాంభవి అమ్మవారి దివ్యప్రతిష్టా మహోత్సవం



పాల్వంచ టౌన్, ఆగస్టు 28 - ప్రభాతవార్త: పాత పాల్వంచలో నూతనంగా నిర్మించిన శ్రీ విజయశాంభవి అమ్మవారి దేవాలయాలో దివ్య ప్రతిష్టా మహోత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మంగళవాయిద్యాలు, హోమములు, విగ్రహాలకు జలాదివాసం, క్షీరాదివాసం, నీళ్ల, పాలతో అభిషేకాలు నిర్వహించారు. బుధవారం చివరి రోజున శ్రీ విజయశాంభవి అమ్మవారు, గణపతి, జంట నాగులు, పోతురాజు స్వామి, యంత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహాపూర్ణాహుతి, బలిహరణ దర్పణం, దర్శనం, అమ్మవారి దివ్య దర్శనం లాంటి పూజలు చేశారు. వేద పండితులు కొడమంచిలి ఫణికుమార్‌శర్మ బృందం నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2 వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు కొత్వాల సత్యనారాయణ, పుష్పాల వెంకటేశ్వర్లు, నిమ్మల భద్రయ్య, వెంకట్రావ్, బసవ రాజుల వెంకన్న, నిమ్మల వీరభద్రం, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ పాల్గొన్నారు.

## బాలకళాకారులు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలి

– డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ టౌన్, ఆగస్టు 28 - ప్రభాతవార్త:** బాల కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని శ్రీ ఆలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీషిరిడీ సాయి బాబా భజన మందిరంలో కృష్ణాష్టమి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. బాల కళాకారులకు నృత్య పోటీలు నిర్వహించారు. ఉట్టి కొట్టించారు. కోలాట ప్రదర్శనలు నిర్వహించారు. ఆలయ పూజారులు సింహాద్రి ఆనంద్‌కుమార్ ఆచార్యులు, చిలుకూరి దినకర శాస్త్రీల ఆధ్వర్యంలో రెండు దేవాలయాల్లో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో బాలికలు అద్భుత ప్రదర్శనలతో అలరించారు. విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం కొత్వాల, సతీమణి విమలాదేవి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల సత్యనారాయణ, కిలారు సుజాత, ముత్యాల కోటేశ్వరరావు, కోలాటం శ్రీలక్ష్మి ముత్యాల రమణమూర్తి, రాంబాబు, తనమల లక్ష్మీ, రంగమ్మ, ముదిగొండ శ్రీను, రమాదేవి, వెంకటేష్, భాస్కర్, ప్రభాకర్, డాన్స్ మాస్టర్ రాము, మేకప్‌మెన్ గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

## ఐకేపీ వీఓఏలకు రూ.26 వేలు వాగ్దానం ఇవ్వాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 28 - ప్రభాతవార్త:



ఐకేపీ వీఓఏలకు ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ.26 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. తెలంగాణ ఐకేపీ వీఏవో ఉదోనయగుల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వ హించారు. వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి అరుణ అద్యక్షతన జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు విషయమై యూనియన్‌తో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు 45 రోజులు సమ్మె చేస్తే సమ్మె పోరాటం వద్దకు వచ్చి వీఓవే ల డిమాండ్లను ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు బలపర్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత అవే డిమాండ్లను పరిష్కారం చేయమంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గద్దల శ్రీనివాస్, డి.వీరన్న, సత్య, బి.రమేష్, రేష్మ, వెంకటలక్ష్మీ, నాగరాజు, అనురాధ, రాము, రోజా, సుజాత, చంద్రకళ, రాము పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్‌ను బెదిరించిన ఇరువురిప కేసు నమోదు

**చంద్రుగొండ, ఆగస్టు 28 - ప్రభాతవార్త:** మండల ప్రత్యేక అధికారి సంజీవరావును బెదిరించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గంజి స్వప్న తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండల ప్రత్యేక అదికారి సంజీవరావు ఖమ్మంకు చెందిన అభిషేక్, అప్పారావులు తాము విలేఖరులమని, మీటింగ్‌కు వెళ్తున్నామని, తమ కారులో పెట్రోల్ పోయించాలని బెదిరించారు. తాను పెట్రోల్ పోయించనని చెప్పినా వినకుండా పలుసార్లు ఫోన్‌లో ఇబ్బంది పెట్టారు. సంజీవరావు ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ అధికారులను, ప్రజలను తాము విలేఖరులమని చెప్పి కొందరు దందాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చెప్పారు. అధికారులు, ప్రజలను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడే నకిలీ విలేఖర్ల ఆటలను సాగనివ్వమని ఎస్సై తెలిపారు. ఎవరైనా అలా బెదిరిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

## ఎల్‌పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లతో సమావేశం

కొత్తగూడెం, ఆగస్టు 28 - ప్రభాతవార్త:



జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ (పౌర సరఫరాలు) ఛాంబర్‌లోబుధవారం ఎల్‌పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఎల్‌జీపీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్‌పీజీ గ్యాస్ పంపిణీ విషయంలో ఆదేశాలను జారీ చేశారు. ఈ ఆదేశాలలో జిల్లాలోని గల గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీని తప్పనిసరిగా చేయించుకోవాలని, ఇప్పటి వరకు జిల్లాలోని 60 శాతం ఈకేవైసీ పూర్తైంది. మిగిలిన 40 శాతం వినియోగదారులు ఈకేవైసీ పూర్తి చేయించాలని, అదే విధంగా హోటళ్లలోకి, రెస్టారెంట్‌లలోకి డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్లను సరఫరా చేయకూడదని ఆదేశించారు. ఈ ఆదేశాలు అతిక్రమించి ఎవరైనా హోటల్ యజమానులు ఎల్‌పీజీ డోమెస్టిక్ సిలిండర్లను వాడినట్లైతే వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని, కేసులు చేస్తామని సూచించారు. ఈసమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, జిల్లాలోని డీటీలు, యూడీఆర్‌ఐలు, ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహదినం సందర్భంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలి



**కొత్తగూడెం, ఆగస్టు 28 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ పిలుపు మేరకు కలెక్టరేట్‌లో జిల్లా జేఏసీ అధ్యక్షుడు అమరనేని రామారావు, సెక్రటరీ జనరల్ సంగం వెంకటపుల్లయ్య అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 1నాడు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా చేపట్టాల్సిన నిరసన కార్యక్రమం గురించి కార్యాచరణ రూపొందించారు. ఆదివారం అనగా సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం 9 గంటలకు అన్ని సంఘాల ప్రాతమిక సభ్యులతో ఆయా సంఘం బాధ్యులు పాత డిపో నుంచి అమరవీరుల స్థూపం వరకు పాదయాత్ర చేపట్టి నిరసన తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, రాజు, డీవీ, రవి, తుక్కని శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌బాబు, కిరణ్, వంశీకృష్ణలు పాల్గొన్నారు.




## శ్రీక్రాంతి హాస్పిటల్స్ ఆపరేషన్ థియేటర్ ప్రారంభం

పాల్వంచ టౌన్, ఆగస్టు 28 - ప్రభాతవార్త:



పాల్వంచ దమ్మపేట సెంటర్‌లో నూతనంగా ఏర్పాటైన శ్రీక్రాంతి హాస్పిటల్స్‌లో ఆపరేషన్ థియేటర్‌ను డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. బుధవారం డాక్టర్లు టి.రమేష్‌కుమార్, బీవీఎన్ చైతన్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆస్పత్రిలో రోగులకు కావాల్సిన అన్ని వసతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, మధు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

జూలూరుపాడు, ఆగస్టు 28 - ప్రభాతవార్త:



కేజీబీవీ, యూఆర్‌ఎస్ మోడల్ స్కూల్ హాస్టళ్లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది, వర్కర్లకు బేసిక్ పే అమలుకై ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు అన్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఈ నెల 30వ తేదీన జరిగే ఛలో హైదరాబాద్ కరపత్రాలను విడుదల చేశారు. హైదరాబాద్ పాఠశాల విద్యా కమిషనరేట్ ఎస్పీడీ ఆఫీస్ ముందు కేజీబీవీ, యూఆర్‌ఎస్, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టిచింగ్ వర్కర్స్ బేసిక్ పే అమలు చేసి వేతనాలు పెంచాలని, సీఎం హామీ మేరకు రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభించారు. రిటైర్డ్ వయస్సు 65 సంవత్సరాల వరకు పెంచాలని, రిటైర్డ్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయల శిరీష, రాధ, సునీత, రమాదేవి, స్రవంతి,అరుణ,నిర్మల, సరూప పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

చంద్రుగొండ, ఆగస్టు 28 - ప్రభాతవార్త:



మండలంలోని దుబ్బతండాకు చెందిన వివాహిత మహిళ బానోత్ సుజాత అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గంజి స్వప్న బుధవారం చెప్పారు. వివరాలిలా ఉన్నాయి... సుజాత ఈ నెల 3వ తేదీన టీటీసీ పరీక్ష రాసేందుకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని భర్త సేవియా ఫిర్యాదు చేశారు. భర్త ఫిర్యాదు మేరకు వివాహిత మహిళ అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి దర్యాపునత చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# అందరి చూపు "ఆర్కే"వైపే

**జోరుగా కాంగ్రెస్ యువజన ఎన్నికలు**
**ఓటింగ్ రూపంలో**
**దూసుకుపోతున్న కంచుమర్తి**
**భట్టికి వీర విధేయుడుగా**
**కొనసాగుతున్న పరిస్థితి**
**గెలుపు లాంఛనమే అంటున్న విశ్లేషకులు**

చింతకాని, ఆగస్టు 28,, (ప్రభాతవార్త) :







యువజన కాంగ్రెస్ ఎన్నికలలో అందరు చూపు "ఆర్కే" వైపే యువకులు మొగ్గు చూపుతున్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా పాతర్లపాడు గ్రామానికి చెందిన యువ నాయకులు కంచుమర్తి రామకృష్ణను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన సంగతి తెలిసిందే.... మండలంలో ఉన్న 26గ్రామ పంచాయితీలలో రాజకీయాలకు పార్టీలకతీతంగా 18నుంచి 35సంవత్సరాలలోపు యువకులు యాప్ ద్వారా ఎన్నికలలో ఓటింగ్ వేసేందుకు ఉత్సాహంగా దూసుకుపోతున్నారు. ఎవ్వరి నోటా విన్నా గాని "ఆర్కే"కి మా ఓటు అంటున్నారంటే ప్రచారం ఏ స్థాయిలో ఉందో.... దీనిని బట్టి చూస్తే అర్థమవుతుంది. అంతే కాకుండా గత 10సంవత్సరాల నుంచి మండల కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించటం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ నితనయం యువకుల సమస్యలపై పోరాటం చేస్తూ మంచి పట్టున్న యువ నాయకుడిగా "ఆర్కే"కి కలిసొస్తున్న పరిస్థితులు లేకపోలేదు. దీనికి తోడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీర విధేయుడుగా పేరు ఉండడంతో గెలుపు లాంచన ప్రాయమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 26గ్రామాలలో ప్రతి రోజూ "ఆర్కే" యూత్ పల్లెల్లో అత్యధికంగా ఓటింగ్‌లో యువకులు పాల్గొనేందుకు ముమ్మర ప్రచారం నచేయడమే కాకుండా ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ యాప్ ద్వారా ఒకటో నెంబర్ పై ఓటు వేసే విధానం పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఏది ఏమైనా గానీ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా కంచుమర్తి రామకృష్ణ గెలుపు ఖాయమంని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మధిరరూరల్, ఆగస్టు 28, (ప్రభాతవార్త):




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా విషజ్వరాలు రాకుండా చూసుకోవచ్చునని దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ తెలిపారు. జిల్లా వైద్యశాఖ అధికారి వరికూటి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు దెందుకూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మంపాడు గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురి రక్తనమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్యసిబ్బంది ఇంటింటికి తిరుగుతూ నిల్వ నీటి తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని, మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది లంకా కొండయ్య, వి.వెంకటేశ్వర్లు, గోవిందు, సరోజిని, సుబ్బలక్ష్మీ, భారతీ, నాగమణి, గుర్రం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పవన్, ఎంపీడబ్ల్యూ సైదులు, మాణిక్యం, తిరుపతమ్మ, జక్రయ్య, ఐకేపీ సిబ్బంది కోటిరెడ్డి, రమాదేవి, లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ ముయ్యా పద్మజ, ఆశాకార్యకర్తలు నాగూర్‌బీ, నాగమణి పాల్గొన్నారు.

## విద్యావాలంటీర్ కు డొనేషన్ అందజేసిన దాతలు

బోనకల్ ఆగస్టు 28, (ప్రభాతవార్త) :



బోనకల్ మండల కేంద్రంలోని హైస్కూల్ నందు గత సంవత్సరం బయాలజీ ఉపాధ్యాయులు లేకపోవటం వలన పదవ తరగతి విద్యార్థులు ఇబ్బందదులు పడుతున్నారని హైస్కూల్ చైర్మన్ గుగులోతు నాగేశ్వరరావు దాతలు మాజీ జడ్పిటిసి బానోతు కొండ మరియు సిపిఎం బోనకల్ మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి బానోతు త్రివేణి అనే విద్యావాలంటీర్ని పదవ తరగతి విద్యార్థులకు బయాలజీ బోధించుటకు నియమించారు. బుధవారం బోనకల్ హైస్కూల్ ఆవరణలో దాతలు బానోతు కొండ 5000 రూపాయలు, తెల్లాకుల శ్రీనివాస్ 3 వేల రూపాయలు మొత్తం ఎనిమిదివేల రూపాయలను విద్యావాలంటీ బానోతు త్రివేణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్ గోపీచంద్ ఉపాధ్యాయులు నరసింహారావు మాజీ వార్డ్ నెంబర్ ఉప్పర శ్రీను పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు,ఆగస్టు 28,(ప్రభాతవార్త

ఇటీవల నూతనంగా మార్కెట్‌లోకి వచ్చిన ఎలక్ట్రిక్ వాహనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.బుధవారం తొర్రూరు పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఎడిఎంఎస్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ షోరూమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాల నుండి పల్లెల వరకు పెట్రోల్,డిజిల్ వెహికిల్స్‌ను తలదన్నే రీతిలో అన్ని సౌకర్యాలతో ఎలక్ట్రిక్ వెహికిల్స్ ముందుకు దూసుకుపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతి రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మండల,పట్టణ పార్టీల అధ్యక్షులు సుంచు సంతోష్,సోమరాజశేఖర్,తొర్రూరు ఎడిఎంఎస్ షోరూమ్ ప్రొప్రైటర్ సలుగు రేణుక,డైరెక్టర్ కొమ్మనబోయిన మౌనిక,మున్సిపల్ కౌన్సిలర్ గజానంద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,నరేందర్ రెడ్డి,వెంకటనారాయణ గౌడ్,అచ్చిరెడ్డి,ధరావత్ సోమన్న,కిషన్ యాదవ్,వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం గ్రామంలో రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన

దుగ్గొండి, ఆగస్టు 28, (ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన బుధవారం అంగరంగ వైభవంగా చేశారు. గ్రామంలో పిల్లాపాపలు చల్లంగా ఉండాలని మహిళలు మంగళహారతులతో డప్పు చప్పుళ్లతో బయలుదేరి రేణుక ఎల్లమ్మతల్లి దగ్గరికి వెళ్లి మొక్కులను చెల్లించుకుంటారు. సురపానియం గటం కుండలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కొక్కెర్ల శరత్‌గౌడ్ దంపతులు తీసుకొని వెళ్లారు. జాంబావంతులు డప్పు చప్పుళ్లతో బయలుదేరి వెళ్లి రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మామునూరి సుమన్, కన్నం చిరంజీవి, మామునూరి రమేష్, తొగరు విద్యాసాగర్‌గౌడ్, బొమ్మగాని రాజబాబు, గడ్డమీది రాంబాబు, బొమ్మగాని నరేందర్, లక్ష్మణ్‌కుమార్, నాగపూరి మల్లయ్య, తొగరు స్వామి, మాజీ సర్పంచ్ బొమ్మగాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుకుటుంబానికి బియ్యం అందజేత

దుగ్గొండి, ఆగస్టు 28, (ప్రభాతవార్త

మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన జనగాం నవీన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని బుధవారం నర్సంపేట బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ పరామర్శలో నాయకులు కుమారస్వామి, గోగుల ప్రకాష్‌రెడ్డి, కామ శోభన్‌బాబు, పాలడుగుల రాజయ్య, బొడిగె చిరంజీవి, ఆడెపు గోవర్ధన్, కొత్తకొండ రవివర్మ, రంపీస శివాజీ, గాదెం ఎల్లయ్య, గడ్డ కిషన్, చొప్పరి స్వామి, రెడ్డి అశోక్, జనగాం మహేష్, నేదురు రాజశేఖర్, కొత్తపెల్లి సుధాకర్, ఎలకంటి రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య

మధిర,ఆగస్టు28(ప్రభాతవార్త

మధిర రైల్వే జీఆర్‌పి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మోటమర్రి-బోనకల్ స్టేషన్ల మధ్య జగ్గయ్యపేటకు వెళ్ళే రైలుమార్గంలో ఒగుర్తుతెలియని వ్యక్తి (40) ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం జరిగింది. సంఘటన జరిగిన విషయాన్ని తెలుసుకున్న మధిర జీఆర్‌పి హెచ్‌సి ఎస్.వేణుగోపాలరెడ్డి ప్రమాదప్రదేశానికి వెళ్ళి పంచనామా నిర్వహించడం జరిగిందని, ఎస్ఐ పి.భాస్కర్‌రావు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లేవని అతను నీలంరంగు గడులుకలిగిన లుంగి ధరించి ఉన్నాడని తెలిపారు. ఇతనిని గుర్తించడానికి వీలుగా మృతదేహాన్ని ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. మృతుని ఆధారాలు ఆచూకీ తెలిసిన వారు 8712658589,9493218856 నెంబర్లద్వారా రైల్వే పోలీసులను సంప్రదించాలని వారు కోరారు.

## భర్తపై భార్య ఫిర్యాదు-కేసునమోదు

మధిర,ఆగస్టు28(ప్రభాతవార్త

తనను భర్త వేధిస్తున్నాడని భార్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు బుధవారం కేసు నమోదుచేయడం జరిగినట్లు పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య తెలిపారు. పట్టణంలోని ఎస్సీకాలనీ కి చెందిన తడికమళ్ళ స్వాతి(24) తన భర్త అయిన రమేష్ వరకట్న వేధింపులకు గురిచేస్తున్నాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు రమేష్‌పై 85(బిఎన్ఎస్)3,4 ఆఫ్ డౌరిప్రొహిబిషన్ యాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదుచేసినట్లు ఆమె తెలిపారు.

**గోడకూల్చిగాయపర్చిన వారిపై కేసు :** ఇరుకుటుంబాల మధ్య వివాదస్పదంగా మారిన ప్రహారిగోడను ఎవరూలేని సమయంలో కూల్చివేసిన విషయమై ప్రశ్నించిన తనను దూషించి గాయపర్చినట్లు ఎస్సీ కాలనీకి చెందిన కావుప్రవంతి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఇదే ప్రాంతానికి చెందిన తోటపల్లిరమ అనే మహిళపై బుధవారం కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ సంధ్య తెలిపారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మధిర,ఆగస్టు28(ప్రభాతవార్త



డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో చిలుకూరు,మహాదేవపురం గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మండలకమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, నాయకులు అందచేసారు.

## ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

మధిరరూరల్, ఆగస్టు 28, (ప్రభాతవార్త):



రూ.రెండులక్షల లోపు రుణమాఫీ కానీ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయశాఖ అధికారి డీ ఎన్ కే. శ్రీనివాన రావు సూచించారు. బుధవారం మండల పరిధిలోని ఖమ్మంపాడు రైతువేదికలో రేషన్‌కార్డు లేకుండా రుణమాఫీ కానీ రైతుల కుటుంబసభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డు లేకుండా రూ.రెండులక్షలలోపు రుణమాఫీ కానీ రైతులందరూ తమ వివరాలను గ్రామసభల్లో వ్యవసాయ అధికారులకు అందించాలన్నారు. ఆ వవరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులందరూ వారి గ్రామాల్లో జరిగే గ్రామసభల్లో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో ఆర్అండ్బి డిఈ కార్యాలయం ఏర్పాటు జరిగేనా..?

**-సందిగ్ధంలో ఆర్అండ్బి డిఈ కార్యాలయం ఏర్పాటు**
**-డిఈ కార్యాలయం తరలింపును అడ్డుకుంటున్న 'కొందరు' అధికారులు**
**-మంత్రి పొంగులేటి ఇలాకాలో ఆర్అండ్బి అధికారుల నిర్వాకం**
**-జంగిల్ క్లియరెన్స్, మరమ్మతులు నోచుకోని ఆర్అండ్బి అతిథిగృహం**
**-చిట్టడవిని తలపిస్తున్న ఆర్అండ్బి అతిథిగృహం**
**-ఖమ్మం నుంచే డిఈ కార్యాలయం నిర్వహణ చేస్తున్న అధికారులు**





**నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త**

నేలకొండపల్లి మండల కేంద్రం లోని ఆర్ అండ్బి అతిథిగృహం నందు డిఈ కార్యాలయం ఏర్పాటు జరిగేనా అనే అనుమానాలు ఈ ప్రాంత ప్రజలలో కల్గుతున్నాయి. ఇక్కడి ఆర్అండ్బి అతిథిగృహం నందు కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాలు (మూడు)కు సంభందించి ఆశాఖ డిఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని సంభందిత ఉన్నతాధికారులు నిర్ణయించినప్పటికి ఆమేరకు పనులు ఏమాత్రం జరగటం లేదు. నెలలు గడిచి పోతున్నా ఆర్ అండ్బి అధికారులలో చలనం లేకుండా పోయింది. ఇక్కడి ఆర్అండ్బి అతిథిగృహం నందు జంగిల్ క్లియరెన్స్, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, భవన మరమ్మత్తు పనులు ఏమాత్రం జరగటం లేదనేది వాస్తవం. 'దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుకున్నట్లు'గా ఉంది ఆర్అండ్బిశాఖ లోని 'కొందరు' అధికారులు వ్యవహరిస్తున్న తీరు. ఇక్కడి ఆర్అండ్బి అతిథిగృహంను ఆర్అండ్బి డిఈ కార్యాలయంగా మార్చడం అదే ఆర్ అండ్బిశాఖ లోని 'కొందరు' అధికారులకు ఏమాత్రం ఇష్టంలేనట్లు ప్రచారం జరుగుతోంది. అందుకే ఇక్కడి ఆర్అండ్బి అతిథిగృహంలో ఏమాత్రం అభివృద్ధి, మరమ్మత్తు పనులు చేపట్టడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి విన్పిస్తోన్నాయి. ఆర్అండ్బి అతిథిగృహంలో కొసరంతైనా 'మార్పు' చేస్తున్న ఛాయలు కన్పించడం లేదు. ఖమ్మం నగరంల లోని ఆర్అండ్బి ప్రధాన కార్యాలయం నుంచే ఈ మూడు మండలాలలో తమ శాఖ తరపున అభివృద్ధి పనులు నిర్వహించే విధంగా ఆశాఖ అధికారులు నిర్వహిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి, పాలేరు శాసనసభ్యుడుగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజక వర్గంలోని నేలకొండపల్లి నందు ఆర్అండ్బిశాఖ అధికారులు వ్యవహరిస్తున్న నిర్వాకంకు ఇది నిదర్శనం. ఇదేమిటని అడిగేవారు లేకపోవడంతో ఆర్అండ్బి అధికారుల వ్యవహారం ఇష్టా రాజ్యంగా మారిందనే విమర్శలు విన్పిస్తోన్నాయి. ఆర్అండ్బిశాఖకు చెందిన 'కొందరు' అధికారుల వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. నేలకొండపల్లి మండల కేంద్రం లోని ఆర్ అండ్బి అతిథిగృహంను పాలేరు నియోజకవర్గం లోని మూడు మండలాలకు కేంద్రంగా ఆర్అండ్బి డిఈ కార్యాలయంగా ఏర్పాటు చేస్తున్నట్లు సంభందిత ఉన్నతాధి కారులు ఆధేశాలు ఇచ్చి నెలలు గడిచి పోతున్నప్పటికి అవి అమలుకు ఏమాత్రం నోచుకోవడం లేదు. ఇక్కడి అతిథిగృహం చుట్టూ పిచ్చి చెట్లు బాగా ఏపుగా పెరిగి చిట్టడివిని తలపిస్తోంది. వాటిని తొలగిస్తున్నా దాఖలాలు మచ్చుకైనా కన్పించడం లేదు. అసలు ఆర్అండ్బి డిఈ, ఏఈలు ఇక్కడి ఆర్అండ్బి అతిథిగృహంను సందర్శించి ఏమేరకు పనులు చేపట్టాలనే విషయంను కూడా పట్టించుకోవడం లేదనే విమర్శలు స్దానికుల నుంచి విన్పిస్తోన్నా యి. అసలు నేలకొండపల్లి అతిథిగృహంను ఆర్అండ్బి డిఈ కార్యాలయంగా మార్చను న్నారా...లేదా అనే విషయం తీవ్ర సందిగ్దత నెలకొంది.

**-పది రోజులలో ఆర్అండ్బి డిఈ కార్యాలయం ఏర్పాటు**
**-ఆర్అండ్బి ఏఈ దేవేందర్ వెల్లడి**

త్వరలో పూర్తి వసతులతో నేలకొండపల్లి ఆర్అండ్బి అతిథిగృహంను డిఈ కార్యాలయంగా ఏర్పాటు చేయనున్నట్లు ఆర్అండ్బి ఏఈ దేవేందర్ తెలిపారు. నేలకొండపల్లి లోని ఆర్ అండ్బి అతిథిగృహంను డిఈ కార్యాలయంగా ఏర్పాటు జరుగుతుందా లేదా అనే విషయమై స్దానిక 'ప్రభాతవార్త' సెల్ఫోన్లో ఆర్అండ్బి ఏఈ దేవేందర్ను వివరణ కోరగా ఆయన పై విధంగా స్పందించారు. ఇక్కడి అతిథిగృహంలో కరెంట్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, విద్యుత్ సరఫరాను పునరుద్దరించాల్సిన అవసరం ఉందని, గెస్ట్హౌజ్ ఆవరణలో పిచ్చి మొక్కలను, చెత్తా చెదారంను తొలగించేందుకు జంగిల్ క్లయరెన్స్ పనులు చేయాల్సి ఉందని చెప్పారు. మరొక పది రోజులలో ఆఫీస్ ఫర్నీచర్తో సహ అంతా సమకూర్చి ఆర్అండ్బి డిఈ కార్యాలయంను సిద్దం చేయన్నుట్లు ఆయన తెలిపారు.



## వైభవంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం బుధవారం వైభవంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

**- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**





**చంద్రుగొండ, ఆగస్టు 28 – ప్రభాతవార్త:**

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తామని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఎమ్మెల్యే బుధవారం చంద్రుగొండ నుంచి జూలూరుపాడు వెళ్లే రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. చంద్రుగొండ వాసులు డ్రైనేజీ సమస్యతో గత దశాబ్ద కాలంగా ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరిస్తానని, ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ మేరకు డ్రైనేజీ నిర్మాణానికి రూ.312 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. డ్రైనేజీ నిర్మాణంలో ఇళ్లు నష్టపోతున్న వారికి పరిహారం చెల్లించి మూడు నెలల్లో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా చంద్రుగొండలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కాలేజీని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. మండలంలో అమ్మా ఆదర్శ పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధి జరుగుతుందని, దీనికితోడు ముఖ్యమంత్రి సహకారంతో పాఠశాలలు, ఆస్పత్రుల అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**– మా బాధలు మీరన్నా తీర్చండి... డబుల్ బెడ్రూం బాధితుల మొర**

స్లాబుల నుంచి జోరున నీళ్లు కారుతున్నాయి... ఇళ్ల చుట్టూ బురదతో పాటు పాములు తేళ్లు ఇళ్లలోకి వస్తున్నాయి. ఈ ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని, మీరన్నా పట్టించుకోండి అంటూ చంద్రుగొండ డబుల్బెడ్రూం ఇళ్లల్లో నివాసం ఉంటున్న 40 కుటుంబాల మహిళలు ఎమ్మెల్యే జారెను చుట్టూ ముట్టారు. గత ప్రభుత్వంలో చంద్రుగొండ వాసులకు 40 ఇళ్లు తిప్పనపల్లి సమీపంలో వాగు ఒడ్డున నిర్మించారు. అనేక అవాంతరాల నడుమ లబ్దిదారులకు కేటాయింపులు జరిగాయి. అవి నివాస యోగ్యంగా లేక ఇబ్బందులు పడుతున్న లబ్దిదారులు ఎమ్మెల్యేని చంద్రుగొండ సెంటర్లో చుట్టుముట్టి సమస్య పరిష్కరించాలని కోరారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిసానతనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## మహిళా సమాఖ్యల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

**- మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూతనివ్వాలి**
**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :**



మహిళా సంఘాలు, సమాఖ్యల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని, మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూతనివ్వాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక నియోజకవర్గ ఐకేపీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలణ సంస్థ ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై మహిళా సంఘాలకు బ్యాంకులు ఇచ్చే శ్రీనిధి రుణాలు అందజేయాలన్నారు. ముఖ్యంగా అధికసంఖ్యలో పాడిగేదెలు, మైక్రో ఎంటర్ప్రైజెస్ యూనిట్లను స్థాపించాలన్నారు. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను కూడా రికవరీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత మహిళాశక్తి పథకం ద్వారా అమలుచేయబోయే పాడిగేదెలు, పెరటికోళ్లు, మహిళా క్యాంటీన్లు, మీసేవా కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ వంటి తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ రంగారావు, ఏపీఎంలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిని అక్రమించి గుడిసెలు వేశారు

**తొలగించమంటే దౌర్జన్యం చేస్తున్నారు**

**అన్ని హక్కులు ఉన్న నా భూమికి రక్షణ కల్పించాలి**

**స్థానికేతరుల దాడులపై చర్యలు తీసుకోవాలి**

**మీడియా సమావేశంలో భూ యజమాని వేజళ్ల సురేష్‌కుమార్**

**ఖమ్మం,ఆగస్టు 28,ప్రభాతవార్త:** తన పట్టా భూమిలో గుడిసెలు వేసి తొలగించమంటే దౌర్జన్యం చేస్తున్నారని భూ యజమాని వేజళ్ల సురేష్‌కుమార్ తెలిపారు. కొంత మంది పేదల ముసుగులో స్థానికేతర అరాచక శక్తులను పోగేసి పట్టా భూములు అక్రమిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆయన తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు బుధవారం చేసిన విలేకరుల సమావేశంలో వెజళ్ల సురేష్‌కుమార్ మాట్లాడుతూ తాను పోతుల వెంకటేశ్వర్లు, సీతయ్య అనే వ్యక్తుల నుంచి సర్వేనెం.148లో మూడు ఎకరాల ఎనిమిది కుంటలు, సర్వేనెం.149లో ఐదు ఎకరాలను కొనుగోలు చేశానని చట్టబద్ధంగా లే అవుట్ అనుమతులు తీసుకున్నానని ఇందుకు గాను రూ.30లక్షలు ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించానని ఆయన తెలిపారు. కొద్ది రోజులుగా భూదాన్ ల్యాండ్ పేరుతో భూములు అక్రమించిన స్థానికేతరులు దానిని ఒక వ్యాపారంగా మార్చుకుని పక్కనే ఉన్న నా భూమిలో గుడిసెలు వేసి విక్రయిస్తూ తాను అడ్డుకుంటే అసాంఘిక శక్తులతో దాడులు చేయిస్తున్నారని ఆయన తెలిపారు.




ఇప్పటికే రెండుసార్లు నా వాహనాన్ని ధ్వంసం చేశారని చట్ట ప్రకారంగా ఆ భూమిపై అన్ని హక్కులు తనకు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎప్పుడో రద్దయినా భూదాన్ ట్రస్టు బోర్డు పేరుతో ఫోర్జరీ పట్టాలు సృష్టించి పేదల మాటున లక్షలు దోచుకునే కొందరు ఇటువంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అధికారులు పూర్తి విచారణ చేసి తన భూమికి రక్షణ కల్పించాలని తనపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయస్థాన పరంగా భూమిపై అన్ని హక్కులు నాకే ఉన్నట్లు తీర్పునిచ్చారని ఈ తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత స్థానిక రెవిన్యూ, పోలీస్ అధికారులపై ఉందని తక్షణం నా పట్టా భూమిలో వేసిన గుడిసెలను తొలగించి నాకు న్యాయం చేయాలని సురేష్‌కుమార్ కోరారు. ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిన కారణంగా తాను ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయానని ఇకనైనా పోలీస్, రెవిన్యూ అధికారులు తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో దిరిశాల వెంకటేశ్వరరావు, బండి జయకిషోర్ పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



## విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి

**భోజన నాణ్యతను తనిఖీ నివేదికను సమర్పించాలి**

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**ఖమ్మం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** జిల్లాలో చేపడుతున్న బుధవారం ప్రభుత్వ పాఠశాల బోజనం కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని విద్యార్థులతో మధ్యాహ్న బోజనం చేయాలని, పాఠశాలలో వసతులు, బోజన నాణ్యతను తనిఖీ చేసి నివేదికను సమర్పించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన చేసి,మధ్యాహ్నబోజన నాణ్యతను పరిశీలించారు.విద్యార్దులతో కలిసి అదనపు కలెక్టర్ బోజనం చేశారు.విద్యార్దులతో వసతులు,మెనూ ప్రకారం బోజనం పెడుతుంది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, యూనిఫామ్,పాఠ్య నోట్ పుస్తకాలు అందిస్తున్నట్లు ఆంగ్ల మాద్యమంలో బోధన చేస్తున్నట్లు ఆయన అన్నారు. నిష్టాతులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## కాలుష్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 28,ప్రభాతవార్త:** నగరంలోని గొల్లగూడెం రోడ్ నందు గల కాకతీయ పాఠశాల ఆవరణలో పర్యావరణంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కాకతీయ విద్యా సంస్థల ఛైర్మన్ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తుంబూరి దయాకర్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం పట్ల మనం అందరం బాధ్యతగా వ్యవహరించి పచ్చదనాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.విరివిగా అందరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు బాటలు వేయాలని కోరారు. పాఠశాల విద్యార్దులు పర్యావరణంపై ర్యాలీ చేసి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ షేక్ ఫరీద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మొక్కలు నాటి కాలుష్య రహిత నవ సమాజాన్ని నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.






## ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ.. విచ్చలవిడిగా మద్యంషాపుల నిర్వహణ

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్**

**కార్పొరేషన్,ఆగస్టు 28,ప్రభాతవార్త:** నగరంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ విచ్చలవిడిగా మద్యం పాపులు నడుపుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు. బుధవారం సుందరయ్య భవనంలో జరిగిన ఖమ్మం నియోజకవర్గ సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నగరంలో రోడ్ల వైపు ఉన్న వైన్‌షాపుల వద్ద విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారని మద్యం కొనుగోలు చేసిన వారు వైన్‌షాపుల రోడ్లమీద రోడ్డు పక్కన నిలుచుని తాగుతున్నారని దీనివల్ల వచ్చిపోయే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు అన్నారు.పర్మిట్ రూముల పేరుతో వైన్‌షాపును ఆనుకొని బార్లను నిర్వహిస్తున్నారన్నారు. తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాప్ నడుపుతున్న వాళ్లపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, వారి షాపు అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఎటువంటి చర్యలు చేపట్టకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, సిపియం రఘునాధపురం మండల కార్యదర్శి నవీన్‌రెడ్డి, ఖానాపురంహావేలి కార్యదర్శి దొంగల తిరుపతిరావు, టూటౌన్ కార్యదర్శిబోడపట్ల సుదర్శన్, జిల్లా కమిటీ సభ్యులు పి.రమ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్సిటీలో అందరికి అందుబాటులో నాణ్యమైన విద్య

**డిగ్రీ,పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం**

**ఖమ్మం,ఆగస్టు 28,ప్రభాతవార్త:** డా.బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ (యూజీ), బిఏ, బికాం, బిఎస్సీ కోర్సుల్లో, పిజి ఎంఏ,ఎంకామ్,ఎమ్మెస్సీ బిఎల్ఎస్ఐఎస్సీ, ఎంఎల్ఎస్సీ తదితర డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31వ తేదిలోగా ఆసక్తిగల అభ్యర్దులు ప్రవేశాలు పొందాలని హైదరాబాద్ లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి దృశ్యశ్రవణ మాద్యమం పరిశోదన, అభివృద్ధి కేంద్ర డైరెక్టర్ డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య శ్రీనివాస్ వడ్డాణం, అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి, ఎస్ఆర్అండ్‌బిజిఎన్ ఆర్ కళాశాల, ఖమ్మం రీజినల్ కో ఆర్డినేటర్ డా.వీరన్న,అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి రసాయనశాస్త్రం,అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వరరావులు తెలిపారు. బుధవారం స్థానిక ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలోని అంబేద్కర్ యూనివర్శిటి ఖమ్మం ప్రాంతీయ అద్యాయన కేంద్రాన్ని డైరెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రీజినల్ కో ఆర్డినేటర్ డా.వీరన్నతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఓపెన్ యూనివర్శిటి డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య వడ్డాణం శ్రీనివాసరావు



మాట్లాడుతూ రెగ్యులర్ డిగ్రీ,పీజీ,డిప్లొమా కోర్సులు చేయలేని విద్యార్థు లకు,గృహిణులకు, ఉద్యోగస్తులకు,వ్యాపారులకు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాల నుకొనే వారందరికి అంబేద్కర్ ఓపెన్ యూనివ ర్శిటి 44 సంవత్స రాలుగా అందు బాటులో ఉంటూ నాణ్య మైన విద్యను అందిస్తు న్నదని తెలిపారు. యూని వర్శి టి వాక్-ఎ గ్రేడ్‌ని సాధిం చిందని ఆయన అన్నా రు.డిగ్రీ కోర్సులు సెమిస్టర్ సిస్టంలోను, పిజి కోర్సులు ఇయర్వైజ్ స్కీంలో నిర్వహిసు_న్నామ న్నారు. కాంటాక్ట్ తరగతులతో పాటు స్టడీ మెటీరి యల్‌ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ వృత్తుల్లో పనిచేస్తూ ఓపెన్ యూని వర్శిటీలో డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తి చేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని స్టడి సెంటర్లలో ప్రవేశాలు పొందేం దుకుగాను విద్యార్హతలు, ఫీజులు,కోర్సుల వివరా లను ఆయన ఈ సందర్భంగా వెల్లడిం చారు. డబ్ల్యూ, డబ్ల్యూ. డబ్ల్యూ .బిఆర్ఏఓ యుఆన్ లైన్.ఇన లేదా డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ.బిఆర్ ఏఓయు. ఏసి.ఇన్‌లో పొందవచ్చని అన్నారు.

## రైతుభరోసా, పంటల బీమా వెంటనే అమలు చేయాలి

**జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని**

**కార్పొరేషన్,ఆగస్టు 28, ప్రభాతవార్త:** రైతు భరోసా, సమగ్ర పంటల బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై 4 మాసాలు అవుతున్నా ప్రభుత్వం ఈ పథకాలు అమలు చేయటంలో విఫలమైందన్నారు.




పెట్టుబడులు అందక రైతులు ఆందోళన పడుతున్నారని, పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుందన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం తెచ్చిన కిసాన్ సమ్మాన్ యోజన రైతులకు ఉపయోగపడకపోగా, కంపెనీలకు లాభాలు తెచ్చిపెడుతుందని, తెలంగాణలో సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించాలని ఆయన కోరారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాలకు గ్రామాలే జ్వరాలు, నొప్పులతో కునారిల్లుతున్నాయని హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి వైద్య సేవలు విస్తృత పరచాలని ప్రభుత్వాన్ని కోరారు.

**– సత్తుపల్లిలో సిపిఎం జిల్లా మహాసభలు –**

సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు డిసెంబర్ రెండో వారంలో సత్తుపల్లి పట్టణంలో జరుగుతాయని సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రకటించారు. దేశ వ్యాప్తంగా మహాసభల షెడ్యూల్‌ను పార్టీ కేంద్ర కమిటి ప్రకటించిందన్నారు. వచ్చే సెప్టెంబర్ నెలలో శాఖ మహాసభలు పూర్తి చేయాలని, అక్టోబర్‌లో మండల స్థాయిలో, డిసెంబర్‌లోపు జిల్లా మహాసభలు, జనవరిలో రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జరుగుతాయని నున్నా వివరించారు.




## మణుగూరు డీఎస్పీని కలిసిన సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ బుధవారం మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డిని కలిశారు. ఇటీవల మణుగూరు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా డీఎస్పీని కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్‌కుమార్, ఎస్సై మేడా ప్రసాద్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మువ్వా విజయ్‌బాబును కలిసిన నవీన్‌బాబు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :*



రాష్ట్ర నీటిపారు దలశాఖ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబును బుధవారం మణుగూరుకు చెందిన యువనాయకుడు బుద్దరాజు నవీన్‌బాబు కలిశారు. ఇటీవల రాష్ట్రనీటిపారుదలశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మువ్వా విజయ్‌బాబు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు నవీన్‌బాబు తెలిపారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన డీఈ జీవన్‌కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును భద్రాచలం విద్యుత్‌శాఖ డీఈ జీవన్‌కుమార్ కలిశారు. ఇటీవల పదోన్నతిపై డీఈగా బాధ్యతలు చేపట్టిన జీవన్‌కుమార్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పాయంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలినడకన వెళ్లి..

**- ఆదివాసీ గ్రామంలో వ్యాధినిరోధక టీకాలు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :*





అడవిలో పది కిలో మీటర్ల దూరంలో ఉన్న వలస ఆదివాసీ గ్రామం బుడుగులకు వైద్యసిబ్బంది కాలినడకన వెళ్లి వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మణుగూరు పీహెచ్‌సీ పరిధిలోని బుడుగుల గ్రామానికి ఏఎన్‌ఎం కౌసల్య వాగులు దాటుకుంటూ అడవిలో కలినడకన వెళ్లి గ్రామస్తులకు వ్యాధినిరోధక టీకాలు వేసినట్లు తెలిపారు.

# ఫిట్టర్ల ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లను రద్దుచేయాలి

**- మంత్రి పొంగులేటిని కలిసిన టీబీజీకేఎస్ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేపీయూజీ మైన్‌లో పనిచేసే ఫిట్టర్ల ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లను పూర్తిగా రద్దుచేయాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు బుధవారం తెలిపారు. మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న ఫిట్టర్లను నిబంధనలకు విరుద్ధంగా యాజమాన్యం ట్రాన్స్‌ఫర్ చేసిందని ఏరియాలో ఫిట్టర్ల సంఖ్య తక్కువగా ఉందని, వారి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లను రద్దుచేసేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**- పీవీకాలనీలో ఆర్వో ప్లాంటు ఏర్పాటుచేయాలి**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కార్మికవర్గం నివాస ముంటున్న పీవీకాలనీలో ఆర్వో ప్లాంటు నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు ఇజ్రాయిల్, వినయ్‌కుమార్, రేవన్, పద్దం శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పీవీకాలనీలో సీసీకెమెరాలు ఏర్పాటుచేయాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు సామాజిక కార్యకర్త బాబూరావు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని, పోలీస్, ఎక్సైజ్‌శాఖల సమన్వయంతో బెల్ట్‌షాపులను మూసేయాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు బుధవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ, మల్లారం కాలనీ, ఎస్టీపీ ప్లాంటు, కూనవరం వాటర్‌ట్యాంకు, పైలట్‌కాలనీ ఎంవీటీసీ సమీపంలోని తదితర ప్రాంతాల్లో గాంజాయి, సిగరెట్లు, మద్యం సేవించిన యువకులు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, వాటిని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## కోనోకార్పస్ మొక్కలు తొలగింపు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :*



మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై డివైడర్లపైన పెంచిన కోనోకార్పస్ మొక్కలను బుధవారం మున్సిపాలిటీ అధికారులు తొలగించారు. పర్యావరణంపై దుష్ప్రబావాన్ని కలిగించే కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారి డివైడర్లపై పెంచిన మొక్కలను తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు తెలిపారు.

## వ్యవసాయశాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 28 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు బుధవారం పినపాక నియోజకవర్గ వ్యవసాయశాఖ అధికారులతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ, ఎరువుల సరఫరా, వ్యవసాయ పంటలు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. రైతులందరికీ న్యాయం జరిగేలా చూడాలని సకాలంలో ఎరువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, వ్యవసాయశాఖ ఏవోలు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## బలగానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

*అశ్వాపురం, ఆగస్టు28, ప్రభాతవార్త.*



మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఆదేశాలమేరకు సోమవారం సీనియర్ ఎఎన్ఎం లక్ష్మి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది మల్లెలమడుగులో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన సెంటర్లలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి హాజరైన రోగులకు బిపి షుగర్ టెస్టులు చేశారు. మలేరియా టైఫాయిడ్ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను రోగులకు వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని, డ్రైనేజీలో మురికినీరు నిల్వలేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఎన్ఎం భవాని, ఆశావర్కర్లు సుశీల భవాని రజిత సంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ డిపిఎంపై చర్యలు తీసుకోవాలని సిసిల నిరసన

*అశ్వాపురం, ఆగస్టు27, ప్రభాతవార్త.*



సెర్నఫ జిల్లా స్థాయి, ఉన్నతాధికారులకు తప్పుడు విచారణ నివేదికలు సమర్పించి, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిపై వేధింపులకు పాల్పడుతున్న సెర్ఫ్ డిపిఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, మంగళవారం తెలంగాణ గ్రామీణ ఉద్యోగుల సంక్షేమ సంఘం సెర్ఫ్ ఎల్1, ఎల్2 ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న డిపిఎం రంగారావు అశ్వాపురం మండలంలో ఎంఎసిఎస్ యాక్ట్ 1995బైలాకు విరుద్ధంగా జరిగిన ఘటనపై విచారణచేసి వాస్తవ ఆధారాలను పరిగణలోకి తీసుకోకుండా తన ఇష్టానుసారంగా తప్పుడు నివేదికను సిఇఒ హైదరాబాద్‌కు అందజేశారన్నారు. మండల స్థాయి అధికారులకు వత్తాసు పలుకుతూ, సిసిలను తప్పుదోవ పట్టింటి వేధించే డిపిఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 22న ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. డిఆర్‌డిఒ స్పందించి డిపిఎంపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో చట్టబద్ధమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిసిలు రాధారెడ్డి కళావతి శోభారాణి తులసి రాంబాబు వెంకటలక్ష్మి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమం అభివృద్ధికి 15వేల రూపాయలు విరాళం

*అశ్వాపురం, ఆగస్టు27, ప్రభాతవార్త.*

భారజల కర్మాగారంలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న కుంట్ల ప్రతాప్‌రెడ్డి విజయలక్ష్మి దంపతుల కుమార్తె మధునికరెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం మణుగూరు మండలం సంతోష్‌నగర్‌లోని శ్రీ విద్యాభ్యాస ఎడ్యుకేషనల్ చారిటి ట్రస్ట్ అనాధ ఆశ్రమంలో ఆమె భర్త భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారజల కర్మాగార ఎఐటియూసి యూనియన్ నాయకులు ఎం వెంకటరెడ్డి హాజరయ్యారు. ఆశ్రమంలో కేక్ కట్‌చేసి ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఆశ్రమం అభివృద్ధికి 15వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు జగన్‌మోహన్‌రెడ్డి ఆశ్రమ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేరుకు మాత్రమే ఎం.బి.బి.ఎస్ వైద్యురాలు


**వైద్యం చెసేదంతా బి.ఎ.ఎం.ఎస్ వైద్యుడు**

**ప్రజలను మోసం చేస్తున్న ఒ ప్రైవేట్ వైద్యుడు**

**బయ్యారం కేంద్రంలో వైద్యుడి నిర్వాకం**

**మహబూబాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో ప్రైవేట్ ఆసుప్రతుల యజమానులు అర్హతకు మించి వైద్యం చేస్తూ సామాన్య ప్రజల నుండి అందినకాడికి దోచుకుంటూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండలకేంద్రంలో శ్రీరామ క్లినిక్ నిర్వహిస్తున్న వైద్యుడు బి.ఎ.ఎం.ఎస్ అర్హత ఉండి ఎం.బి.బి.ఎస్ హోదాలో పెషంట్లను పరిశీంచి మందులను రాస్తున్నాడు. అయితే పేరుకు మాత్రం ఎం.బి.బి.ఎస్ అర్హత ఉన్న వైద్యురాలి పేరు పెట్టుకొని మొత్తం బి.ఎ.ఎం.ఎస్ వైద్యుడే ఎం.బి.బి.ఎస్ వైద్యం చేస్తున్నాడు. అసలు బి.ఎ.ఎం.ఎస్ వారు చేసే వైద్యం ఆయుర్వేదిక్ మాత్రమే చేయాలి కాని ఇక్కడ దానికి విరుద్ధంగా అలోపతి(ఇంగ్లీష్)మందులు రాస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆసుపత్రిలో సరైన వసతులు




కూడా లేవని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేగాకుండా ఇటీవల డియంహెచ్ఓ సదరు వైద్యునికి నోటీసులు కూడా జారీ చేసినట్లు సమాచారం. అయినా తన తీరు మార్చుకోకుండా నాకు ఎవరు అడ్డుచెప్పేవారు లేరనే రీతిలో వ్యవహరిస్తున్నాడు. గత కొద్దిరోజుల క్రితం వైద్యం వికటించి ఒ బాలుడు మరణించడం కూడా ఈ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. సదరు వైద్యునిపై బాలుని మండలమైన కేసముద్రం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనలకు తుట్లూపొడుస్తూ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న సదరు వైద్యునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**జిల్లా వైద్యాధికారి వివరణ:**

ఇట్టి విషయంపై డియంహెచ్ఓ జి.మురళిధర్‌ను వివరణ కోరగా బి.ఎ.ఎం.ఎస్ అర్హత ఉన్న వారు కేవలం ఆయుర్వేదిక్ మందులు మాత్రమే ఇవ్వాలని ఎం.బి.బి.ఎస్ తరహాలో మందులు ఇవ్వడం చట్టవిరుద్ధం అన్నారు. సదరు ఆసుపత్రి వైద్యుని నిర్వాకం నా దృష్టికి రాలేదని విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.



# కంట్రోల్‌రూంకు వచ్చిన ప్రతి పిర్యాదును నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



**మహబూబాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూంకు వచ్చిన ప్రతి పిర్యాదును నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లా వైద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూంను తనిఖీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంట్రోల్ రూంలో రిజిస్టర్‌లను పరిశీలించి జిల్లాలోని పలు ప్రాంతాల్లో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిర్యాదు వచ్చిన ప్రాంతంలో వైద్యసిబ్బందిని అప్రమత్తం చేసి నమోదైన ప్రాంతంలో సిబ్బంది వ్యాదుల నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని పిహెచ్‌సి లలో అవసరమైన మెడిసిన్‌ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్స‌వ్‌టోప్పో, వైద్యాధికారి డాక్టర్ జి.మురళిధర్, ఉప వైద్యాధికారి ప్రమీల, ప్రొగ్రాం అధికారులు ఉన్నారు.

# రౌడీషీట్స్‌ను పున: పరిశీలించాలి

**జిల్లా ఎస్పీ డా॥ శబరీష్ ఐపిఎస్**

**ములుగు క్రైమ్, ఆగస్టు 28, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. గత నెలతో పోలిస్తే పరిష్కరించబడిన కేసుల వివరాలను అడిగి తెలుసుకుని పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. దొంగతానాలు ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూడాలని ఇందుకోసం ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున సీసీటీవీ కెమెరాలను అమర్చాలని ఇప్పటికే చాలా చోట్ల సీసీటీవీ కెమెరాలను అమర్చగలిగామని నేర పరిశోధన, నేర నిరూపణలో సీసీటీవీలో పాత్ర చాలా ప్రాముఖ్యం కలిగి ఉన్నదని ఎస్పీ తెలియజేశారు. రౌడీషీటర్ గా నమోదయి తన తప్పును తెలుసుకొని గత కొన్ని సంవత్సరాలుగా మంచి ప్రవర్తనను కలిగి ఉన్న రౌడీ షీట్లపై పున: పరిశీలించాలని గంజాయి తరలించే లేదా అమ్మే వారిపై నిఘా వ్యవస్థను బలోపేతం చేసామని పట్టుబడిన వారిపై నార్కోటిక్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ మహేష్ బిగితే ఐపీఎస్, ఏఎస్పీ ఏటూరునాగారం శివం ఉపాధ్యాయ ఐపీఎస్, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ ములుగు రవీందర్, డీఎస్పీ డిసిఆర్బి రాములు, సిఐ ములుగు శంకర్, సిఐ పస్రా రవీందర్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్, సిఐ వెంకటాపురం కుమార్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకటాపూర్ సతీష్, ఎస్సై పసర కమలాకర్, ఎస్సై తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై ఏటూరునాగారం తాజుద్దీన్, ఎస్సై మంగపేట టీవీ సూరి, ఎస్సై వాజేడు హరీష్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్ఐ వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డిసిఆర్బి ఎస్ఐ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ దివాకర పర్యటన

**మండల ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి...కలెక్టర్ ధివాకర**

**ప్రభాతవార్త కన్నాయిగూడెం**

కన్నాయిగూడెం మండలంలో ఈ నెల30వ తేదిన తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా మండలంలో ములుగు కలెక్టర్ దివాకర టియస్ పర్యటించారు. గుట్టలగంగారం వద్దగల చొక్కరావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్, తుపాకులగూడెం వద్ద సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌లను పరిశీలించారు.అలాగే తుపాకులగూడెం వద్ద గిరిజన ఆశ్రమ పాఠశాలను,మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖి చేసి విద్యార్థులసమ్యలను అడిగితెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో అధికారులు ప్రజాలకు పొద్యాయులు విద్యార్థుల కుఅందుబాటులో ఉండలని సూచించారు.కలెక్టర్ దివాకర టియస్ వెంట మండల అధికారులు ఉన్నారు.

# రుద్రేశ్వరస్వామి, భద్రకాళి అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

ప్రముఖ దేవాలయాలైన హనుమకొండలోని వేయిస్తంబాల గుడి, వరంగల్‌లోని భద్రకళి దేవాలయాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ బుధవారం దర్శించుకున్నారు. హనుమకొండ వరంగల్ వరంగల్ జిల్లాల పర్యటన నేపథ్యంలో ముందుగా హనుమకొండలోని వేయిస్తంబాల గుడిలో శ్రీరుద్రేశ్వరస్వామిని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులతో కలిసి దర్శించుకునేందుకు రాగా జల్లి అధికారులతో పాటు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. వేదంమ్రంతచ్ఛరణలతో ఆలయంలోనికి తీసుకెళ్ళగా ఆలయంలో రుద్రేశ్వరస్వామి గవర్నర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కలెక్టర్ వెంకటరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వైద్య సేవల్లో నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**

**ఆసుపత్రిలో ధరల పట్టిక లేదని ఆగ్రహం**

**బాలాజీ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ రాహూల్ శర్మ**

**తరచూ ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేయాలని ఆదేశాలు**



**కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల బాలాజీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ బుధవారం తనిఖీ చేశారు. ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య సేవల ధరల పట్టికను ఏర్పాటు చేయాలని కలెక్టర్ రాహూల్ శర్మ ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం లేదని, రోగులు సరైన వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా అధిక ఫీజులు తీసుకుంటూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. అర్హతలు లేని వారు వైద్యుల రూపంలో జనాల ప్రాణాలతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినా కానీ ఎందుకు ఏర్పాటు చేయలేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సేవల్లో నిబంధనలు పాటించకపోయినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారివెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఒ నారాయణ రావు, ఆర్డీఓ మంగీలాల్, తహశీల్దార్ ఏ.నాగరాజు, స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక, పిహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

# మాయమైన "మంగలికుంట"

*దమ్మపేట రూరల్ ,ఆగస్టు 28 ప్రభాతవార్త :*

గ్రామాలలో నీటిసంపదను దాచుకోవడానికి ఆనాడు చెరువులు,కుంటలు ప్రభుత్వ అధీనంలో నిర్మాణాలు జరిగాయి. వాటిని గత పాలకులు ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసి వాటినుండి నిల్వ ఉంచిన నీటితో వ్యవసాయ సాగు నీరు రైతులకు అందించేవారు. రైతులకు వర్షాభావ ఇబ్బంధులు తలెత్తకుండా పంటపొలాలకు అవసరమైన సాగునీటిని గ్రామాలలో ఉన్న నీటి చెరువుల ద్వారా, కుంటల ద్వారా కాలవల సహకారంతో పొందేవారు. హైడ్రా ద్వారా రాజధాని నగరంలో ఈ కోవకు చెందిన చెరువుల ఆక్రమణను ఇటీవల కాలంలో తొలటిస్తున్న విషయం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఐతే దమ్మపేట మండల పరిదిలోని మందలపల్లి గ్రామంలో ఓ నీటి కుంట కనిపించడం లేదంటూ గ్రామస్థులు కొందరు వెతకడం మొదలుపెట్టారు. దాని పేరే " మంగలికుంట " . మందలపల్లి హైవే ప్రక్కనుండి గ్రామంలోకి వెళ్ళే దారిలో ప్రస్తుతం ఉన్న సాయిబాబా ఆలయానికి ఎదురుగా ఈ మంగలి కుంట అనబడే చిన్న చెరువు ఉండేదని అదే గ్రామానికి చెందిన కొందరు (పేరు చెప్పడానికి ఇష్టపడని యువకులు, పెద్దలు ) బుధవారం ప్రభాతవార్త దృష్టికి తీసుకువచ్చారు. పేరు చెప్పకుండా వార్తను ప్రచురించడం కుదరదని చెప్పినా గానీ ఆక్రమితంలో ఉన్న ఓ బడాభూస్వామికి భయపడి పేరును ప్రస్తావించవద్దని మొరపెట్టుకున్నారు. ఐతే ఇదే విషయాన్ని మరికొందరి గ్రామస్థుల ద్వారా ప్రభాతవార్త వివరాలను సేకరించగా గతంలో అంటే దాదాపుగా 15నుండి 20 ఏళ్ళ క్రితం ఈ ప్రాంతంలో ఓ చెరువు ఉండేదని అట్టి గ్రామప్రజలు చెప్పడం జరిగింది. తాజాగా హైదరాబాద్ నగరంలో ఏ విధంగానైతే అక్రమ కట్టడాలను, ఆక్రమణలను తొలగిస్తున్నారో అదే విధంగా కబ్జారాయుళ్ళ చేతిలో ఉన్న గ్రామీణ ప్రాంతాల చెరువులను, కుంటలను కూడా వెలికితీసి గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలని గ్రామస్తులు కొందరు ఆశిస్తున్నారు. ఈ చెరువుకు ప్రభుత్వ ధనం ద్వారా రెండు మూడు ఏళ్ళ క్రిందట కూడా అభివృద్ధి పనులు చేయించి బిల్లులు చేసుకున్నారని గ్రామస్థులు కొందరు



ఆరోపిస్తున్నారు. ఐతే అప్పుడు ఇక్కడ మంగలకుంట ఉందా..? లేక తప్పుడు బిల్లులు పెట్టారా...? అనే అనుమానాలు వారిని వేదిస్తున్నాయి. మండలంలో ఇదొక్కటే కాదు.. మండల కేంద్రంలో ఉన్న రామాంజ నేయకుంట, పేరాంటాళ్ళ చెరువులు కూడా కొంత మేరకు ఆక్రమణకు గురైనట్లు కొందరు గ్రామస్థులు వాపోతున్నారు. దాదాపుగా 3నుండి 4 ఎకరాల విస్తీర్ణం గల పేరాంటళ్ళ చెరువు దాదాపుగా ఇప్పుడు 3 నుండి 2.5 ఎకరాల వరకే ఉంటుందని, అలాగే అర్బన్ కాలనికీ వెళ్ళేదారిలో ఉన్న రామాంజనేయ కుంట చెరువు 3ఎకరాలు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం అది 2 ఎకరాల వరకు మాత్రమే ఉండొచ్చునని గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్లు పెదవివిరుస్తున్నారు. వీటన్నింటిపైనా సదరు అధికారుల బృందం పూర్తిగా పర్యవేక్షణ జరిపి సర్వే చేయించితే గాని అసలు నిజం బయటపడే అవకాశం లేదు. కాబట్టి ఇరిగేషన్ మరియు రెవిన్యూ శాఖ అధికారులు సకాలంలో చర్యలు తీసుకొని గ్రామంలో ఉన్న చెరువులను, కుంటలను కాపాడాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

# పశువైద్యశాల ముట్టడి

*దమ్మపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త:*

మండలంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట పశువైద్యశాలను గొర్రెల కాపరులు బుధవారం ముట్టడించారు. ఈ నేపధ్యంలో గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులపై వినతిపత్రాన్ని పశువైద్య సిబ్బందికి అందజేశారు. అనంతరం కాపరులు మాట్లాడుతూ పశువైద్యశాఖ నుండి ఏడాదికాలంగా గొర్రెలకు నట్టల మందులు, లివర్ మందులు, గాయాలకు సంబంధించిన మందులు, వ్యాక్సినేషన్‌లు ఏవీ కూడా అందించడం లేదని వాపోతున్నారు. పశువైద్యశాలకు వస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని వాపోయారు. వెంటనే గొర్రెలకు మందులు అందించాలని అందించకపోతే త్వరలో మరొకసారి పశువైద్యశాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. వెంటనే గొర్రెలకు మందులు అందించాలని అందించకపోతే త్వరలో మరొకసారి పశువైద్యశాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అశ్వారావుపేట



మండలంలోని వినాయకపురంలో డ్యూటీ చేస్తూ ఇంచార్జి డాక్టర్‌గా డాక్టర్ స్వప్న నారాయణపురం, దమ్మపేట, నాగుపల్లి, పట్వారిగూడెం, ములకలపల్లిలో చేస్తున్నారని చెబుతున్నారు. మండల పశుయాజమానులకు సకాలంలో వ్యాక్సిన్‌లు అందక పోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరులు తెల్లమేకల సత్తిబాబు, పదిలం వెంకటేశ్వరావు, పాకనాటి నాగేంద్ర, తాళ్ళ సాయి, ఒరుగంటి అప్పారావు, గాయం విష్ణు, చక్రవర్తి, ప్రభు, శ్రీను, బత్తుల రాము తదితరులు

## పూసుకుంట గ్రామాన్ని సందర్శించిన

# ఐటిడిఎ పిఓ

*దమ్మపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త:*



భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్ బుధవారం మండల పరిధిలోని పూసుకుంట గ్రామాన్ని సందర్శించారు. ఈ క్రమంలో గ్రామంలోని పంచాయతీ కార్యాలయాన్ని, చౌకధరల దుకాణాన్ని పిఓ పరిశీలించారు. గ్రామస్థులతో మాట్లాడి వారి నుండి పలు వినతులను స్వీకరించారు. గ్రామస్థుల జీవన స్థితి గతులను పరిశీలించి ఐటిడిఎ ద్వారా అందించే సౌకర్యాలను, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్ర మాలపై ఆరా తీశారు. పూసు కుంటలో ఐటిడిఎ ద్వారా మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తామని అన్నారు. ఈ క్రమంలో పలువురి వద్ద నుండి పలు దరఖాస్తులను స్వీకరించారు.



# జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి

## - అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*కొత్తగూడెం, ఆగస్టు 28 - ప్రభాతవార్త:*

జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మంగళవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న ఉద్యోగుల క్రీడా పోటీల సందర్భంగా ఆయన హాజరై చెస్, టేబుల్ టెన్నిస్ పోటీలను ప్రారంభించారు. జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధునాతన క్రీడా పరికరాలను సమకూర్చడమే కాకుండా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. స్వయంగా పీడీ టీచర్‌ను అయినందున క్రీడల పట్ల తనకు ఎంతో విశ్వాసం ఉంటుందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని క్రీడాకారులను ఉద్యోగులను నిరంతరం ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రెండు రోజుల పాటు జరగనున్న ఉద్యోగుల క్రీడా పోటీల్లో పాల్గొనే అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.





# అశ్వారావుపేట వార్త

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

*దమ్మపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త:*





మండల కేంద్రం దమ్మపేటలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతిచెందాడు. కూరగాయలు అమ్ముకునే నాగేశ్వరావు(63) అనే వృద్దుడు టివిఎస్ వాహనంపై అప్పారావుపేట నుండి మెయిన్‌రోడ్డు వైపు వస్తుండగా కూల్‌డ్రింక్స్‌తో పాల్వంచ వైపు వెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధుడు అక్కడికక్కడే మరణించగా వ్యాన్ బోల్తా పడింది. సంఘటనా స్థలానికి పోలీస్‌లు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## పలువురికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త:*



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం మండలంలో పర్యటించి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. వరుసగా రెండవ రోజు మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఊట్లపల్లి, జమ్మిగూడెం గ్రామాల్లోని లబ్దిదారులకు 2వ విడత ప్రభుత్వం నుండి మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి చెక్కులను నేరుగా ఎమ్మెల్యే జారె ఆది నారాయణ లబ్దిదారుల గృహాలకు వెళ్ళి అందజేశారు. ఈ నేపధ్యంలో గ్రామ స్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వీధులలో పర్య టించి గ్రామస్థులను పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో మండల అధికారులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ఘోర ప్రమాదం

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండలంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండల పరిధిలోని నారంవారిగూడెం సమీపంలో బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తిని లారీ వేగంగా ఢీ కొట్టింది. దీంతో ద్విచక్రవాహనం ముందు చక్రం ఊడిపోగా బైక్‌పై ఉన్న వ్యక్తి నుజ్జునుజ్జు అయి మరణించాడు. మృతుడిది స్వగ్రామం ఆంధ్రాలోని విజయవాడ దగ్గర ఆగిరిపల్లి కాగా గత కొంతకాలంగా దమ్మపేట బస్టాండ్ పక్కన ఉంటున్నట్లు సమాచారం. పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. సంఘటన ప్రదేశం పలువురిని కలిచివేసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# శ్రీషిరిడి మందిరంలో సామూహిక కుంకుమ పూజలు

**వైరా, ఆగస్ట్28,ప్రభాతవార్త:** వైరా శ్రీషిరిడి సాయి మందిరంలో శ్రావణమాసం చివరి శుక్రవారం నాడు ఉదయం 10గంటలకు కుంకుమ పూజలు మందిరంలో నిర్వహిస్తున్నామని శ్రీషిరిడి సాయి మందిరం కోశాధికారి లగడపాటి బోసు తెలిపారు. శ్రీసాయి వాసవి మహిళా భజన బృందం షిరిడి సాయి మందిరం ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్నామని మహిళలకు కావాల్సిన కుంకుమ పూజా సామాగ్రిని ఆలయ కమిటీ వారు అందజేస్తారని తెలిపారు. కావున మహిళలందరూ అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. పూజలు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.



# రైతుల వివరాలను సేకరిస్తున్న వ్యవసాయ సిబ్బంది

**- కుటుంబ నిర్ధారణ పై సర్వే - మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్**





**కారేపలి, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రైతుల రుణమాఫీ కి సంబంధించి రైతుల వివరాలను సేకరిస్తున్నామని కుటుంబ నిర్ధారణ పై ప్రత్యేక సర్వే చేపట్టామని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ అన్నారు సింగరేణి మండలం మాణిక్యారం గ్రామంలో బుధవారం రుణమాఫీ పొందని రైతుల ఇండ్లకు వెళ్లి కుటుంబ నిర్ధారణకు సంబంధించి సర్వే నిర్వహించారు ఈ సందర్భంగ ఏమో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కి సంబంధించి ఇటీవల చేపట్టిన కార్యక్రమంలో కొన్ని కారణాలవల్ల రుణమాఫీ కానీ రైతుల ఇళ్లకు వెళ్లి సమాచారాన్ని తీసుకుంటున్నట్లు తెలిపారు మండలంలోని 28వ తేదీన మాణిక్యారం 29వ తేదీన రేలకాయలపల్లి పడవ 30వ తేదీన బాజ మల్లయ్య గూడెం 31వ తేదీన సింగరేణి సెప్టెంబర్ రెండో తేదీన సింగరేణి మూడు నాలుగు తేదీల్లో పేరుపల్లి 5,6 తేదీల్లో ఉసిరికాయలపల్లి 9వ తేదీ రైతు వేదిక రొట్ట మాకిరేవుపదవ తేదీ కమలాపురం 11వ తేదీ మాదారం 12,13 తేదీల్లో కోమట్ల గూడెం 14వ తేదీ విశ్వనాథపల్లి 17వ తేదీ విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద రైతుల సమాచారం తీసుకుంటామని తెలిపారు. కొందరు రైతులకు అర్హతలు ఉన్నా రుణమాఫీ వర్తించలేదు రేషన్ కార్డు లేకపోవటం, ఆధార్ కార్డులో తప్పులు, పట్టాదార్ పాస్ పుస్తకంలోని పేరుతో సరిపోలకపోవటం వంటి కారణాలతో వారి రుణమాఫీ కాలేదు దీంతో ఆయా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతు రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడంతో ఆయా రైతుల వివరాల నమోదును చేపట్టారు అర్హులైనా రుణమాఫీ వర్తించని రైతుల ఇంటికి నేరుగా వెళ్లి ముందుగా వారి లోన్ అకౌంట్లు, ఆధార్ కార్డులను క్షుణ్ణంగా తనిఖీ అనంతరం కుటుంబ సభ్యుల వివరాలు పూర్తిగా తీసుకొని రైతు భరోసా పంట రుణమాఫీ యాప్లో అప్లోడ్ చేస్తారు కుటుంబ యజమానితో ధ్రువీకరణపత్రం సైతం తీసుకుంటారు. అందులో యజమాని తన లోన్ అకౌంట్ సంబంధిత బ్యాంకు బ్రాంచి వివరాలతోపాటు రుణమాఫీ కోసం కుటుంబ సభ్యుల వివరాలను తాను ఇష్టపూర్వకంగా రాసి ఇస్తున్నట్లు పేర్కొంటూ సంతకం చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వెంకటయ్య తండా మంచినీటి కుంట వేలం

**కారేపల్లి, ఆగస్టు 28,, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకటియాతండా గ్రామపంచాయతీ కి చెందిన మంచినీటి కుంటలో చేపల అమ్ముకునేందుకు సంబంధించి వేలాన్ని బుధవారం గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఇంచార్జ్ ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో మత్స్యశాఖ అధికారి డి సరితలు బహిరంగబలం చేపట్టారు. ఈ బహిరంగ వేలంలో గ్రామానికి చెందిన నలుగురు 1000 రూపాయల ధారావత్ చెల్లించి పాల్గొన్నారు. ప్రభుత్వ పాట 1472 రూపాయలతో మొదలు కాగా గ్రామానికి చెందిన మాలోత శోభన్ బాబుఉ 29,100 రూపాయలకు దక్కించుకున్నారు. జూన్ 30వ తారీకు 2025వ సంవత్సరం వరకు వేలం దారులకు నిర్ణీత గడువు ఉంటుందని పేర్కొన్నారు. ధరావత్ గా చెల్లించిన మొత్తం మత్స్యశాఖకు జమ చేయగా, చెరువు వేలం ద్వారా వచ్చిన మొత్తం గ్రామపంచాయతీ ఖాతాకు జమ చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామంలో మంచినీటి కుంటను దక్కించుకునేందుకు గ్రామస్తులు పోటాపోటీగా ఎన్నడు లేని విధంగా ఈ వేలంలో పాల్గొని అత్యధిక మొత్తానికి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**ఐఎఫ్ టి యు జిల్లా గౌరవాధ్యక్షులు ఆవుల అశోక్**

**కొణిజర్ల, ఆగస్టు 28,, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాకముందు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారని కనుక వెంటనే హామీని అమలు చేయాలని ఐఎఫ్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని లింగగూడెం కేజీబీవిలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన వర్కర్స్ మీటింగ్లో ఆయన అశోక్ మాట్లాడారు ఆగస్టు 30 న రాష్ట్రస్థాయి ధర్నాకు కేజీబీవీలో యుఆర్ఎస్ మోడల్ స్కూల్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం జీవో ప్రకారం కనీస వేతనం 22600 వరకు జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని 61 సంవత్సరాలు నిండినని ఉద్యోగాని నుండి తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రిటైర్మెంట్ ప్రకటించే వరకు ఐదు లక్షల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు విద్యార్థుల సంఖ్య ప్రకారం వర్కర్స్ స్టాఫ్ను పెంచాలని. సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు మార్గంగా వర్కర్స్ పనిచేయాలని పిలుపునిచ్చారు... మహిళా ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయించుకోవడం ఎంతో దుర్మార్గమని ఈ అన్యాయాన్ని లింగ వ్యవస్థ రూపుమాపే లక్ష్యంతో ఏర్పాట పాఠశాలల సిబ్బందికి వేతనాలు వృత్యాసాలు చట్టాలకు అమలు నిరాకరణ రిటైర్మెంట్ అయిన వారికి భద్రత భరోసా లేకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కేజీ బీవీ వర్కర్స్ రెగ్యులర్ చేయాలని వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాధమ్మ అనసూర్య అనిత ఇందిరా తదితరులు పాల్గొన్నారు.






# లయన్స్ గొడుగు పంపిణీ




**వైరా, ఆగస్ట్28,ప్రభాతవార్త:** వైరా లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో చెప్పులు కుట్టుకుంటున్న స్ట్రీట్ వెండర్కు ప్రత్యేకంగా తయారు చేయించిన ఎండ నుండి కాపాడే గొడుగును జీఎస్టీ కోఆర్డినేటర్ యు. శ్యాంబాబు సహకారంతో అందించడం అభినందనీయమని జోన్ ఛైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద లయన్స్ గొడుగును ఆయన పాల్గొని అందజేస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ సభ్యులు కట్ల సురేష్, పులి కృష్ణార్జున్రావు, వనమా చిన్ని, చౌడరవపు బద్రినారాయణ , ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాట యోధుడు

# శ్రీశైలం ఆశయాలను కొనసాగించాలి

**కొణిజర్ల, ,ఆగస్టు 28, ప్రభాతవార్త :** భూ పోరాటయోధుడు పొట్లపల్లి శ్రీశైలం ఆశయాలను కొనసాగించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు బజారి వెంకట్రామిరెడ్డి కోలా లక్ష్మీనారాయణ పౌర హక్కుల సంఘంనాయకులు వతిష్టవ కుమార్ ఎస్కే కాసింలు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రతామ నర్సయ్య నగర్ గ్రామంలో శ్రీశైలం మూడో వర్ధంతి సభభాష అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగావారు మాట్లాడుతూ శ్రీశైలం భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం అహర్నిశలు ప్రజల కోసం పనిచేశారని దున్నే వారికే భూమి దక్కాలనిప్రతి మనిషికి ఇంటి స్థలం ఇవానఅలని ఇల్లు కావాలని రామ నరసయ్య నగర్ఎల్లన్న నగర్ జంపాలనగర్ విక్రమ నగర్ అనేక గ్రామాలు నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారని వారు కొనియాడారు ఈ ప్రాంతంలో ని అనేక గ్రామాలలో ప్రతి కుటుంబాణాలునికి పోడు భూములు పంచారని గ్రామాల నిర్మాణాలు చేయడంలో శ్రీశైలం చేసిన పాత్ర మరువలేని వారు చెప్పారు ఈ దేశ మార్పు కోసం అనేక సందర్భాల్లో కేసులు జైలు జీవితాలు గడిపారని ప్రజల కోసం తన కుటుంబం కంటే ప్రజలే కుటుంబంగా పోరాడారని వారు ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళాలని వారు పిలుపునిచ్చారు. ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు వరకాల లక్ష్మక్క మాట్లాడుతూ.... హైదరాబాదులో జరిగే మహిళా సంఘం 7వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళల పైన జరుగుతున్న హతనయలు ఆత్యాచారాలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జానకి, శాంతి అక్క, ఐ వెంకన్న, సేలం సుధర్శన్, బానోత్ కిషన్ ఆర్ ఎంపిల నాగేశ్వరరావు పటాన్ కాసింఖాన్ గుగులోతు దనురు సీతయ్య మహేష్ శంకర్ లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారులు

పెనుబల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త

రుణమాఫీలో కుటుంబ నిర్ధారణ కాని రైతులు కుటుంబంలోని ఆధార్‌కార్డు, రేషన్ కార్డు తీసుకుని ఆయా గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారులను కలిసి పత్రాలను సమర్పించాలని వ్యవసాయశాఖ అధికారి ఏవి ప్రసాదరావు తెలిపారు. ఉన్నతాధికారుల నుండి వ్యవసాయ అధికారులకు వచ్చిన జాబితాలో పేరున్న రైతు ఇంట్లో ఇద్దరి ఆధార్ కార్డులను తీసుకుని, ఇద్దరు వ్యవసాయ అధికారులను తప్పనిసరిగా వచ్చి అధికారులతో సంప్రదింపులు జరపాలని, ఇద్దరి ఆధార్‌కార్డులుంటేనే ఆన్‌లైన్‌లో ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ వరకు రైతు వేదికల క్లస్టర్ వద్ద లేదా గ్రామపంచాయితీల వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన వివరించారు. రెండు లక్షల రుణమాఫీ లోపు అర్హత ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన వివరించారు.




# పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### సీఎంఆర్, కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే



సత్తుపల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభత్వ పాలనలో పేద ప్రజల అభివృద్ధి చెందమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగానే సత్తుపల్లి , వేంసూరు మండలాల్లోని 330 మంది సీఎంఆర్, కళ్యాణలక్ష్మీ పధకం కింద రూ. 2 కోట్ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయాంనద్ పంపిణీ చేయడం జరిగింది. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ మరియు మండలంలోని 106 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి కింద, 31 లక్షల 94 వేలు, కళ్యాణ లక్ష్మీ,షాదీముభారక్ కింద రూ. 92 లక్షల 10 వేలు చొప్పున అలాగే వేంసూరు మండలంలోని 81 మంది ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 27 లక్షల 52 వేలు మరియు కళ్యాణలక్ష్మీ, షాదీ ముభారక్ కింద 50 మందికి రూ. 50 లక్షల 50 వేల చొప్పున మొత్తం పై రెండు మండలాల్లోని రూ. 2 కోట్లు విలువైన చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే డా. రాఘమయి అందజేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గత పాలకులు చేసిన అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలు ఆదుకోవాలనే దృష్టితో మారుమూల గ్రామాల్లోని పేద ప్రజానికానికి వివిధ వ్యాధులు సోకి మెరుగైన వైద్యం చేయించుకున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలనే దృష్టితో సిఎం రిలీఫ్ ఫండ్‌కింద అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. అదే విధంగా వివాహం చేసుకున్నటువంటి మహిళా సోదరి మణులకు ఆర్థిక బరోసా కల్పించేందుకు వారికి కూడా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్ పధకాల కింద ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీ పధకాలను ఆరు నెలల వ్యవధిలోనే అమలు చేసి తీరుతుందని ఇది పేదల ప్రభుత్వమని, పేదలు కోరుకున్న విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రజలు మెచ్చే విధంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై గత పదేళ్లగా చేయని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని, ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, సత్తుపల్లి,వేంసూరు తహసీల్దార్లు యోగీశ్వరరావు, రాజు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సజలరాణి, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్ పర్సన్ వెంకటప్పారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు శివ వేణు, పింగలిశామ్యూల్, సింగరేణి వేంసూరు మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, పార్టీ నాయకులు వెల్లి జగన్మోహన్‌రావు, ఫైజుద్దీన్, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు,కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మావతి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు కమల్‌పాషా, వినుకొండ కృష్ణ, పోలగట్ల చెన్నకేశ్వరరావు తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో రోగులు పండ్లు పంపిణి

కల్లూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త



కల్లూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుముల రాము, సతీమణి తెలంగాణ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు రుక్మిణి ముద్దుల కుమార్తెలు నాగశ్రీ యాదవ్, నిరోషా యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సూచన మేరకు బుధవారం కల్లూరు బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఈఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మట్టా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అర్హులైన లబ్దిదారుల ఎంపికకు శ్రీకారం

తల్లాడ, ఆగష్టు 28, ప్రభాతవార్త



రేషన్ కార్డులేక రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణకు తల్లాడ ఏఓ యం.డి. తాజుద్దీన్ గ్రామ సభలు ఏర్పాటు చేసి యాప్ ద్వారా వివరాలు సేకరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం మండల పరిధిలోని తెలగారం గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి, అర్హులైన లబ్దిదారుల ఎంపికలో భాగంగా వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నరేష్, త్రివేణి, మాధవి, పంచాయితీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

### మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు

సత్తుపల్లి,ఆగష్టు 28,ప్రభాతవార్త:

ఈ ఏడాది నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజులపాటు ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టినట్లు మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘాలు మరియు వాసవిక్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తీర్మాణించడం జరిగింది. పట్టణంలోని వర్తక సంఘం ఆవరణలో జరిగినటువంటి గణపతి నవరాత్రులకు సబంధించిన వివరాలనుమండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ మంగళవారం పత్రికలకు వివరించారు. వచ్చే నెల 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు 15వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలను ఈ సమావేశంలో ఆర్యవైశ్యలు చర్చించుకున్నట్లు ఆయన తెలిపారు. 9 రోజుల పాటు జరిగే ఈ నవరాత్రుల కార్యక్రమంలో ప్రతి రోజు గణనాధుడిని రోజుకో అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ప్రతి రోజు రాత్రి సమయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేవని, ఈ ఏడాది నుండి ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు లేకుండా పూర్తిగా ఆధ్యాత్మిక కార్యక్రమంగా ఉత్సవాలు నిర్వహించాలని,ప్రతి రోజు రాత్రి 7.గంటల నుండి 9.30 నిమిషాలకు మహిళా భక్తులచే సామూహిక కుంకుమ పూజలు, పారాయణాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా విరాళాలు అందజేసే వారు ఉత్సక కమిటీ కన్వీనర్ రతికంటి సత్యబాబుకు విరాళాలు అందజేయాల్సిందిగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ తెలిపారు.



## చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలి

### ఆటల పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త:



విద్యార్థినులు విద్యతో పాటు ఆటల్లో కూడా రాణించి ఆ పాంశాల గురువులు, తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్ విద్యార్థులను కోరారు. సత్తుపల్లి బాలిలక హైస్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి కూడా విద్యార్థులతో కబడ్డిలో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. అనంతరం జరిగిఈన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాలికలు కూడా బాలురుతో ధీటుగా అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించుకోవాలని సూచించారు. చదువుతో పాటు బాలికలు ఆట పాటల్లో పాల్గొనడం మూలంగా దేహధారుడ్యం కలుగుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఆటల పోటీల్లో గెలుపు ఓటమిలు సహజమని, ఓటమి చెందామని నిరుత్సాహం చెందకుండా మళ్లీ గెలుపుకోసం ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, కల్లూమున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి,ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు,కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మావతి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు కమల్‌పాషా, వినుకొండ కృష్ణ, పోలగట్ల చెన్నకేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పింగలిశామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని ఆకట్టుకున్న విద్యార్ధి

తల్లాడ, ఆగష్టు 28, ప్రభాతవార్త

శ్రీకృష్ణాష్టమి కార్యక్రమంలో భాగంగా తల్లాడకు చెందిన ఓ చిన్నారి శ్రీకృష్ణుడి వేషధారణతో ఆకర్షణగా నిలిచాడు. చిన్ననాటి నుంచే కృష్ణాష్టమిని పురస్కరించుకుని విచిత్ర వేషధారణతో పాఠశాలకు హాజరై తోటి విద్యార్థులను ఆకర్షించడంతో పాటు దేవాలయానికి వెళ్ళి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నాడు.



## మాదకద్రవ్యాలకు విద్యార్థులు బానిసలు కావద్దు

### -ఎస్సై పి.సంతోష్ వెల్లడి

**నేలకొండపల్లి, ఆగష్టు 28 (ప్రభాతవార్త):** మాదకద్రవ్యాలకు, గంజాయి, గుట్కాలకు యువకులు బానిసలుగా మారి జీవితాలను పాడు చేసుకోవద్దని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పోలీసుశాఖ ఆధ్వర్యంలో యాంటీడ్రగ్స్, గంజాయి నిర్మూలన, సైబర్ క్రైమ్ ల పై విద్యార్థులకు అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ




సమావేశంలో ఎస్సై పి.సంతోష్ మాట్లాడుతూ అధ్యాపకులు చెప్పిన విధంగా విద్యార్థులు చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధి ంచాలని ఆయన చెప్పారు. ఎటువంటి గొడవలు, కేసులలో ఉన్నట్లయితే భవిష్యత్‌లో ఎటువంటి ఉద్యోగాలు రావని ఆయన చెప్పారు. విద్యార్థినులను ఈవ్‌టీజింగ్ చేసినట్లయితే పోలీసు కేసులు అవుతాయని ఆయన చెప్పారు. గంజాయి వినియోగిస్తున్న వారి వివరాలను పోలీసులకు తెలిపినట్లయితే అట్టి సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన చెప్పారు. ఆన్‌లైన్ మీటింగ్, సోషల్ మీడియాలో వచ్చే మెసేజ్‌లు నమ్మవద్దని ఆయన చెప్పారు. ఎవ్వరైనా ఆన్‌లైన్‌లో మోసపూరిత లింక్‌లు క్లిక్ చేసి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే 1930కు ఫోన్ చేయాలని లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సైబర్‌క్రైమ్.జీవోవి.ఇన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని లేదా 100కు డయల్‌కు కాల్ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మదేలయ్య విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవం

**నేలకొండపల్లి, ఆగష్టు 28 (ప్రభాతవార్త):** చెన్నారం గ్రామం నందు బుధవారం రజకుల కులదైవమైన మదేలయ్య నూతన దేవాలయం, విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆర్థిక సహాయంతో పాటు రజక కులస్తులు, గ్రామస్తులు ఇతర దాతల నుంచి



సేకరించిన విరాళాలతో మదేలయ్య దేవాలయం, విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత ఘనంగా జరిపారు. చెన్నారం గ్రామ రజకకుల ప్రముఖుడు, విగ్రహ దాత ఎల్లుట్ల సైదులు, ధనలక్ష్మీ దంపతులు మదేలయ్య విగ్రహాంను అందచేసారు. ఈ విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవంకు నేలకొండపల్లి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లాలాప్రసాదు, బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు, చెన్నారం గ్రామ పెద్దలు చాగంటి మధుసూదనరావు, చింతనిప్పు సైదులు, ఎస్‌కె మస్తాన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కందగట్ల సైదులు, పసుపులేటి వెంకటేష్, పసుపులేటి శ్రీను, కొక్కిరేణి నాగేశ్వరరావు, కొక్కిరేణి వీరస్వామి, కందగట్ల చంటి, మాచర్ల రవి, కందగట్ల మహేష్, ఎల్లుట్ల సైదులు, కొక్కిరేణి శ్రీను, మాచర్ల వీరనాగులు, కొక్కిరేణి దుర్గాప్రసాదు, వీరభద్రం, భక్తులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు పర్మీషన్ తీసుకోవాలి

### -ఎస్సై పి.సంతోష్ వెల్లడి

**నేలకొండపల్లి, ఆగష్టు 28 (ప్రభాతవార్త):** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామాలలో ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాల మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పని సరిగా పోలీసుల పర్మీషన్ తీసుకోవాలని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు విలేకరులతో ఎస్సై పి.సంతోష్ మాట్లాడుతూ గణేష్ మండపాలకు కరెంట్ సరఫరా కోసం డిడిలు అవసరమని ఆయన చెప్పారు. మండపాల ఏర్పా టుతో రోడ్డు మొత్తం ను బ్లాక్ చేయవద్దని చెప్పారు. వాహనాలు వెళ్ళేదారిలో గణేష్ మండపాలు అడ్డుగా పెట్టవద్దని అన్నారు. డిజేలకు అనుమతి లేదన్నారు. మైక్ పర్మీషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రాత్రి 10గంటల తర్వాత మైక్‌లు ఆపి వేయాలని ఆయన చెప్పారు. గణేష్ మండపాల వద్ద ఎటువంటి గొడవలు జరగకుండా నిర్వాహకులు పూర్తి బాధ్యతలు తీసుకోవాలని, ఎలాంటి గొడవలు, సంఘటనలు జరిగినా వెంటనే నేలకొండపల్లి పోలీసులకు సమాచారం తెలియచేయాలని ఆయన చెప్పారు.



## నేడు ఉచిత హోమియో వైద్య శిబిరం

**నేలకొండపల్లి, ఆగష్టు 28 (ప్రభాతవార్త):** ఈ నెల 29వ తేదీన నేలకొండపల్లి లోని ప్రభుత్వ హస్పిటల్‌లో గల హోమియో వైద్యశాల నందు వృద్దులకు ఉచిత వైద్య శిబిరంను నిర్వహించనున్నట్లు స్థానిక హోమియో వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ వై.సంఘమిత్ర తెలిపారు. ఈ వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రంగా గాయాలు

**నేలకొండపల్లి, ఆగష్టు 28 (ప్రభాతవార్త):** అమ్మగూడెం గ్రామ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్రంగా గాయాలైనాయి. అమ్మగూడెం గ్రామం సమీపంలో టివిఎస్ బైక్ పై వెళ్తున్న రామయ్య అనే వ్యక్తిని నేలకొండపల్లి వైపు నుంచి వేగంగా వస్తున్న జీపు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామయ్యకు తీవ్రంగా గాయాలైనాయి. గాయపడిన రామయ్యను వైద్యం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు.

## రుద్ర లక్ష్మయ్య మృతి తీరనిలోటు

### సీపీఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి

**కామేపల్లి, ఆగష్టు 28, (ప్రభాతవార్త) :** కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు రుద్ర లక్ష్మయ్య గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. మద్దులపల్లిలో కూలీల సమస్యలపై పాలేరుల సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. కూలి రేట్ల సమస్యలపై జరిగిన పోరాటంలో అగ్రభాగాన ఉండి పనిచేశారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు... ఆయన మృతదేహం సీపీఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి జజెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాదావత్ శ్రీను, గుండా వెంకట్‌రెడ్డి, కోటేరు నర్సిరెడ్డి, సకినాల శ్రీను, అడపా రామనాథం, కుందూరు వెంకట్‌రెడ్డి, రామాచారి, కోటేరు సత్తిరెడ్డి పాల్గొన్నారు.




## బానోత్ కేసియాకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి, ఆగష్టు 28, (ప్రభాతవార్త) :** కామేపల్లి మండలం బర్లగూడెం లో పొన్నెకల్ మాజీ సర్పంచ్ బానోతు తులసి భర్త బానోత్ కేసియ నాయక్ మృతి చెందగా వారి పార్థివ దేహాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మండల కమిటీ ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి నీ వ్యక్తపరిచి అధైర్య చందవద్దని, వారికి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యలోలు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ మాలోతు సరిరామ్ నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ బాబు నాయక్, భూక్య బాలునాయక్, భూక్య నందు, కిషన్ నాయక్ ప్రేమ్ కుమార్ తదితరు పాల్గొన్నారు.




## కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

**కామేపల్లి, ఆగష్టు 28, (ప్రభాతవార్త) :** కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇల్లందు



ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలతో సహా రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగా 14 మందికి కళ్యాణ లక్ష్మి, 122 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా కొద్ది రోజులలో కొత్త రేషన్ కార్డులు, నూతన ఉద్యోగ నియామకాలు, ఇండ్లు లేని పేదలకు గృహ నిర్మాణాలను లాంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గతంలో బి. ఆర్. ఎస్ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి అవినీతిమయం చేశారని, రాష్ట్ర ఖజానా ఖాళీ చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను సమర్థంగా అమలు చేస్తోందని, రైతురుణమాఫీ, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు ఇంకా ఎన్నో భవిష్యత్తులో పథకాలు అమలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజల నిజమైన బంగారు తెలంగాణ కల సాధ్యమవుతుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి రవీందర్, ఎంపీవో పి. ప్రభాకర్ రెడ్డి, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, కొండాయి గూడెం సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్, షేక్ పత్తే మహమ్మద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యం, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు జి. గబ్రు నాయక్, నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి దేవుళ్ళ రామ కృష్ణ, గోపిచారి బానోతు నరసింహ నాయక్, సీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మాలోత్ బావ్ సింగ్, ఆలోత్ మోహన్, సత్తి వీరబాబు, అర్రెం రవి, దొడ్డ వేణు బట్టు రమేష్, ఎస్సై సాయి కుమార్ పాల్గొన్నారు.



# క్రీడలు వికాసానికి తోడ్పడతాయి

**కలెక్టర్ జితేశ్ వి పాటిల్**
**- వందమీటర్ల పరుగులో పాల్గొని ఉత్సాహాన్ని నింపిన కలెక్టర్**



**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు28 - ప్రభాతవార్త:**
ఆటల్లో ఆనందాన్ని అనుభవించాలని అది వికాసాన్ని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ప్రకాశం మైదానంలో ఉద్యోగులకు రెండురోజుల క్రీడా పోటీలను బుధవారం జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డి, ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలదండను వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు క్రీడలు మెడల్స్ కోసమో బహుమతుల కోసమో కాదని, క్రీడలను ఆనందం కోసం ఆడాలన్నారు. తన బాల్యం, కళాశాల రోజుల్లో క్రికెట్, ఫుట్‌బాల్, 400మీటర్ల హార్డిల్స్ క్రీడల్లో తన అనుభవాలను ఉద్యోగులతో సరదాగా పంచుకున్నారు. స్కూల్‌లో వ్యాయమ ఉపాధ్యాయురాలు తనని ఎంతో ప్రోత్సహించారన్నారు. ప్రస్తుత సమాజంలో సంపదల వెంట పరుగులు తీస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆరోగ్యమే అసలైన సంపదని గుర్తించి, జీవితంలో క్రీడలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి తోడ్పాటును అందిస్తామన్నారు. కలెక్టర్ స్వయంగా క్రీడాకారులతో కలిసి వందమీటర్ల పరుగులో పాల్గొని ఉత్సాహపరిచారు. వాలీబాల్‌పోటీలను ప్రారంభించారు. అనంతరం ప్రగతిమైదాన్‌లో క్రికెట్, బాక్స్ క్రికెట్, సీఈఆర్ క్లబ్‌లో షటిల్, టేబుల్‌టెన్నిస్, ప్రకాశం మైదానంలో చదరంగం పోటీల్లో ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డీఆర్‌డీవో విద్యాచందన, జిల్లా క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సమన్వయంతో పనులను పూర్తిచేయాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు28 - ప్రభాతవార్త:**
సంక్షేమ, అభివృద్ధి పనుల లక్ష్యాలను సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపైశాఖల వారిగా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతు రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాను సకాలంలో సిద్దం చేయాలన్నారు. జాబితాను రూపోందించడంతో పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్న క్రమంలో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు. వారంలో రెండు పర్యాయాలు శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించాలన్నారు. డెంగ్యూ, చికెన్‌గున్యా, విషజ్వరాలు ఉన్న ప్రాంతాల్లో మెరుగైన సేవలను అందించేలా దృష్టిని సారించాలన్నారు. ఈనెల 31 వరకు పంచాయతీ, మున్సిపాలిటి పరిధిలోని కోనోకార్పస్ మొక్కలను తొలగించి వాటి స్థానంలో పగోడా తదితర మొక్కలను నాటించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై నిరంతర పర్యవేక్షణ చేసి, లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఔషధాల కొరత ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వైద్యాధికారులు తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను దృష్టికి వచ్చినప్పుడు అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని వెంటనే పరిష్కార మార్గాలను చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో విద్యాచందన, డీపీఓ చంద్రమౌళి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్అండ్ బీ ఈఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ఆరోగ్యంపై దృష్టి సారించాలి



**-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి**
**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసించే గిరిజన కుటుంబాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సంబంధిత మెడికల్ ఆఫీసర్‌లకు వారి పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్థానికంగా ఉంటూ గిరిజనులకు తప్పనిసరిగా వైద్యసేవలు అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. బుధవారం తన ఛాంబర్‌లో జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్‌లకు గిరిజన గ్రామాలలో వచ్చే వైరల్ జ్వరాలు, మలేరియా, డెంగ్యూ, ఎనీమియా గురించి తీసుకోవాలని ప్రత్యేక చర్యలు గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి రోజు వైద్య సిబ్బంది వారి పరిధిలోని గిరిజన గ్రామాలలో ఇంటింటికి తిరిగి గిరిజనులకు రక్త పరీక్షలు నిర్వహించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా గిరిజనులకు రక్త పరీక్షలు నిర్వహించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా గిరిజనులకు అవగాహన కల్పించాలని, డ్రైనేజీలలో కానీ, కాలువలో, బయట ఉన్న పాత సామాన్లలో కానీ నీరు నిల్వఉండకుండా చూడాలని, ఇండ్ల చుట్టూ పనికిరాని మొక్కలు ఉంటే తొలగించే విధంగా చూడాలని, దోమలు ప్రబలకుండా దోమల మందు పిచికారి చేయాలని, అలాగే గ్రామంలోని పరిసరాలలో బుదర ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని అన్నారు. గ్రామాలలోని చిన్నపిల్లల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రక్తహీనత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించి వారికి తప్పనిసరిగా న్యూట్రిషన్ ఫుడ్ అందేలా చూడాలని అన్నారు. వైద్య సిబ్బంది మాత్రం అందరూ వారు పనిచేసే చోట తప్పనిసరిగా స్థానికత పాటించి 24 గంటలు గిరిజన కుటుంబాలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి భాస్కర్, ఇమ్యూనైజేషన్ అధికారి బాలాజీ,మలేరియా ప్రోగ్రాం అధికారి స్పందన, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, డాక్టర్‌లు శివకుమార్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల దేవాలయంలో వైభవంగా ఉట్ల పండుగ వేడుకలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని బుధవారం ఉట్లుకొట్టే కార్యక్రమం వైభవంగా జరిగింది. ఉదయం ఉత్సవమూర్తులకు తిరుమంజన కార్యక్రమం, సాయంత్రం 4గంటల నుంచి ఉత్సవ సమేత శ్రీకృష్ణపెరుమాళ్ళకు పర్యవేక్షణలో ఉట్లుకొట్టే కార్యక్రమాన్ని ఆలయ అధికారులు వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమం 6గంటలకు స్వామి వారి తిరువారాధన, అనంతరం విశేష ప్రసాద నివేదన చేసి భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం చేశారు. అదేవిధంగా ఆలయ



ముఖమండప పనులు ఎడమ వైపు, కుడివైపు చిన్న ఉపాలయాల్లాగా నిర్మించి వాటిలోప్రధాన దేవాలయంలో ఉండే ఉత్సవ భేరాలు ఆలవాళ్ళను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నిర్వహించారు. ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ఆలయ ముఖ్య అర్చకుడు మదన్‌మోహానాచార్యులు, శేషం కిరణ్‌కుమారాచార్యులు, అర్చకులు ఎన్.నర్సింహాచార్యులు, పలువురు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,
భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్, మణుగూరు రూరల్,
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364